# యోగ - జ్ఞాన ప్రకాశిక

# విషయసూచిక


| | వుట |
|---|---|
| 1. మానవులు - మానవాతీతులు | 1 |
| 2. యోగము | 11 |
| 3. ధ్యాన మనగా నేమి | 15 |
| 4. భక్తి | 20 |
| 5. జ్ఞానము | 24 |



# ముందు మాట

ఓం శ్రీ గురుభ్యో నమ:

ఓం సద్గురు శ్రీ రామానంద పరబ్రహ్మణే నమ:

ఓం సద్గురు శ్రీ శివానంద పరబ్రహ్మణే నమ:

ఓం సద్గురు శ్రీ కృష్ణ పరమాత్మనే నమ:

శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ ఉద్బోధించిన ప్రకారము

లోకోస్మిన్ ద్వివిధానిష్ఠా పురాప్రోక్తా మయావఘ

జ్ఞాన యోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్.

( 3 అ॥ శ్లో॥ 3)

సాంఖ్యులకు జ్ఞానయోగమును, యోగులకు కర్మ యోగమును పురాతనమునుంచియూ మోక్షమార్గములు రెండుగా గలవని విశిదమగు చున్నది. మరియూ యీ రెండునూ అభినాభావ సంబంధముకలవని

నకర్మణౌ మనారంభాన్నై ష్కర్మం పురుషోశ్నుతే

నచ సంన్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి.

( 3 అ॥ 4 శ్లో॥)

నివృత్తి కర్మఅగు యోగము ఆచరించనిదే నైష్కర్మ సిద్ధించదని అనగా కర్మసన్యాసము ద్వారా జ్ఞానప్రాప్తి కలుగదని గీతాచార్యుని భావము.అనగా యోగము (కర్మయోగము)ముందుగా ఆచరించిన పిదప జ్ఞానము సంప్రాప్తియగునని తెలుపుటచే మోక్షమార్గములగు యోగ-జ్ఞానములు సంప్రాప్తియగునని తెలుపుటచే మోక్షమార్గములగు సోపాన మదిష్టించనిదే జ్ఞానము కలుగదని విశదమగుచున్నది. ఇది ద్వారానే జ్ఞానమార్గము అవలంబించి మోక్షము నొందెదమని భావించుచున్నారు కాని భగవద్గీతలో

"బహునామ్ జన్మనామంతే జా&ఒనవాన్ మాం ప్రపద్యతే

అనియు "జన్మాంతరైశ్చ బహు బిర్యోగో జ్ఞానేలభ్యతే

జ్ఞానంతు జన్మనైకేన యోగాదేవ ప్రజాయతే

( యోగశిఖోపనిషత్ )

ప్రకారము శాస్త్రజ్ఞానము గలవాడు అనేక జన్మలెత్తగా ఒక జన్మతో యోగమునొంది నిర్విశేషానుభవజ్ఞానము నొంది సర్వము వాసుదేవ మయముగా భావించి మోక్షమునొందురు.

అటులనే యోగహీనం కథంజ్ఞానం భవతేభో

యోగోపిజ్ఞాన హీవస్తు నక్షమో మోక్షకర్మణా

తస్మాత్జ్ఞాంచ యోగంచ వలముఓఉర్ధుడ మభ్యసేన్

( యోగతత్వోపనిషత్ )

యోగములేనిచో జ్ఞానము ఎట్లు కనబడును.మరియు యోగి అయినను శాస్త్రజ్ఞానంలేనిచో మోక్షముకలుగదు.కనుక మోక్షమందిచ్ఛ కలవాడు జ్ఞానము(శాస్త్రజ్ఞానము)ను, యోగమును దృఢముగా అభ్యసింపవలెను. మరియు

యోగాత్సంజాయథే జ్ఞాన

జ్ఞానాద్యోగ ప్రవర్తతే

యోగజ్ఞాన పరోనిత్యం

నయోగే సప్రంశ్యతి. ( త్రిశిఖ బ్రామ్మణోపనిషత్)

యోగమువలన నిర్విశేషానుభవ జ్ఞానము కలుగును.శాస్త్రజ్ఞానము వలన యోగమువృద్ధి అగును.కావున శాస్త్రజ్ఞానము మరియు యోగమూ గల యోగి నశించడని చెప్పుటచే మోక్షమార్గమగు యోగము (ప్రాణాయామముతోపాటు శాస్త్రజ్ఞానమును కూడా ధృడముగా నభ్యసింపవలయునని విశదమగుటచే శ్రీ గురుదేవులగు బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ స్వామి రామానంద పరమహంస యోగీంద్రులు, కామన్నవలసలో మరియు విజయవాడ, భవానీపురంలో వారు స్థాపించిన వారి ఆశ్రమమునకు యోగ-జ్ఞానాశ్రమమని అర్థపూర్వకముగనూ,అనుభవ పూర్వకముగా నామకరణం చేసిరి.

మరియూ భగవద్గీతలో "తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ఉపదేక్ష్యన్తి తేజ్ఞానం

జ్ఞానిన: తత్వ దర్శిన: (34 శ్లో॥ 4అ॥) భగవద్గీత

అని చెప్పుటచే తత్వదర్శినం(అనుభవజ్ఞానం)జ్ఞానిన: (శాస్త్రజ్ఞానము)గల వారి వద్దనే జ్ఞానోపదేశము లొందుటకు ఏకైకస్థానముగా ఎన్నుకొని కామన్నవలసలో 'యోగ-జా&ఒనాశ్రమము'ను స్థాపించిరి తదితర స్థలములలో నుపదేశము నొందినను సందేహ నివృత్తి కలుగదు.సందేహనివృత్తి లేనిదే ఆచరణ సాధ్యమము కాదుగదా. అందుచచే సత్ఫలమము నొసంగుటకై భావితరముల వారికి గురుదేవులు ఇదే ఉద్దేశ్యముతో 'యోగ-జ్ఞానాశ్రమము' స్థాపించి 'యోగ-జ్ఞానప్రకాశిక" యను ఈ గ్రంధమునకు నామకరణము చేసిరి.

శ్రీ స్వామి రామానంద పరమహంస వారి నామదేయము 'కుంబప్ప నండియార్'. కేరళ రాష్ట్రములో కన్నపూరు సమీపములో "కళ్లియాసేరి'అను గ్రామములో వారు జన్మించిరి తే 27-3-1902 దినసౌరమానము ప్రకారము 'మీన' మాసము 'స్వాతి' నక్షత్రమున జన్మించిరి.పార్వతమ్మ,కుంజకుట్టి ఎళుత్తచ్చన్ అను పుణ్యదంపతులు వారి జననీజనకులు.ఐదేళ్ళ విద్యా కోవిదులగు వారి జనకులు తమ శిష్యకోటి సమక్షములో అనేక జ్యోతులు వెలుగు చుండగా అందైక్యమగుచూ శరీర త్యాగము చేయుటను ఐదేళ్ళ ప్రాయములోనే శ్రీ కుంజప్పనంబియార్ తలుపుసందులో నుండి పరికించిరి. దేవీ భక్తి పరాయణురాలగు పార్వతమ్మ గారి ఆజ్ఞాపాలనలో పెరుగుచూ ఆమె ద్వారా స్మృతిపురాణేతి హాసములను ఆకర్ణించుకొనుచూ బాల్యావస్థ నుండియే శ్రీ కుంజప్ప నంబియార్ తీవ్ర వైరాగ్య బీజములతో పెరుగడాడగిరి,పోలీసు ఇన్స్పెక్టరగు శ్రీ కన్నన్ నంబియార్అను వారియగ్రజుల ఆజ్ఞానుసారము బలవంతముగా సర్వే డిపార్టుమెంటులో చేరి 'సర్వేయరు'గా నుద్యోగము చేయదొడగిరి.ఉద్యోగము చేయుచూ ప్రాపంచిక భోగము లందు అత&యంత వైరాగ్యముతో అఖండానంద ప్రాప్తి కొరకై సద్గురువుల నాశ్రయింప వెదకుచచూ 'సిద్దవేదమను మోక్ష సూత్ర' గ్రంధ కర్తయు మరియయు 'అపర వాల్మీకి' యగు సద్గురు శ్రీ శ్రీ శ్రీ 'శివానంద పరమహంస'వారిని సద్గురువుగా తానెన్నుకొని, 'సిద్ధవేద' పఠనమనంతరము ఉపదేశమము లేకయే ప్రాణాయామమును అభ్యసింప మొదలిడిరి. ఇది వారి పూర్వజన్మ సంస్కారమునకును, నేటి శిష్యకోటికి సద్గురుప్రాప్తికి నిదర్శనము కాగలదు.తదుపరి కేవల సందేహనివృత్త్యార్ధము శ్రీ శివానంద పరమహంస వారి ముఖత: ఉపదేశమును బడసిరి. పిదప యోగాబ్యాస సాధనను ఆనతికాలములోనే తీవ్రతరము చేయుచూ,అత&యంత వైరాగ్యముతో 'సర్వేయరు' ఉద్యోగమునందే పై అంతస్థులో సాధనకొనసాగించుచూనొక రోజున తల్లి, సోదరులను వీడి, కొంతదూరము ప్రయాణమై శాశ్వితముగా వారిని విడిచిపెట్టుచున్నట్లు ఉత్తరము ద్వారా తెలియపరచిరి.

ప్రాణాయామ రూప తపస్సును ఉధృతము చేయుటకై ఏకాంతము నిచ్ఛగించుచూ,తిరుపతి,ఏర్పేడు మొదలగు ప్రదేశములలో వెదకుచూ చివరకు ఉత్తర భారతదేశములోని హృషీకేశ్లో పంచామృతము,లక్ష్మణ ఝూల అను స్థలములలో రెండు మాసములు గడిపి,అచ్చట గల సాధుజనుల ఆమార విమార నియమముల నిచ్ఛగించక బొంబాయి మీదుగా తిరుగు ప్రయాణము గట్టిరి. మార్గ మధ్యములో తీవ్రజ్వరపీడితులైన ఆరు నుండి దక్షిణ భారతదేశము వైపు గోదావరినది మీదుగా ఆంధ్రకోస్తా ప్రాంతమున సంచరించుచూ విజయనగర పట్టణమునకు వచ్చి, ఒక సత్రములో నొక సన్యాసి ద్వారా కాషాయాం బరమును స్వీకరించి, బ్రహ్మచర్యా శ్రమము నుండి నేరుగా సన్యాసాశ్రమము స్వీకరించి "స్వామి రామానంద"గా మారిరి, తపస్సుకు అనువగుచోట ఆహారము లభింపకయు, ఆహారము లభించుచోటున తపస్సునకు అనుకూలము కాకపోవుట వలన అనేక ప్రాంతములు సంప్రదించుచూ,చివరకు రాజమండ్రి సమీపమున రైలు మార్గము ప్రక్కన గల బ్రిటీషు వారి మందుకొట్టులో ఏక వస్త్రముతో చిరకాలము యోగ సాదన చేసిరి.అచట కూడా జనపంచార మధికమగుటచే కోనసీమ ప్రాంతమందలి పొలములలో అనేక చోట్ల కుటీరములు నిర్మించుకొని తపస్సు చేసిరి. ఆ సమయములోనే పాముల మధ్య నుండి దేహస్మృతి లేకపోవుటచచే శరీరము చుట్టూ పాముల చరలాడుచుండెడివి.పొలములలో రైతులను భయభ్రాంతులను చేయుచున్న సర్పరాజముగల పుట్టను కూడా కలుపుకొని కుటీరము నిర్మించుకొని,రైతులకు భయమమును పారద్రోలి,సర్పరాజుపై గల భూతదయను చాటు కొనిరి. ఆనాటి నుండియూ 'పాముల స్వామి'గా జన బాహుళ్యమునకు పరిచయమయిరి. భద్రాచలమము నొద్ద పాపికొండలలో తీవ్ర తపమాచరించెను.పిదప ఆహారము తీసుకొనవలయునను స్పృహ కూడా కోల్పోవుటచే నిర్జన ప్రదేశమగు గోదావరీనది యొడ్డున గల ధవళేశ్వరమున యోగి జనార్ధనస్వామి వారి ఆలయము ప్రక్కన గల కొండ గుహలో కూడా నొక నాగుబాముండుటయు దాని సహవాసముతోనే తపస్సు చేయుటయు రాజమండ్రి భక్తులగు కీ॥ శే॥ శ్రీ వెంకట కృష్ణయ్య (Dist. judge) తదితరులు ప్రత్యక్షముగా ననేకమారులు పరికించిరి. దీర్ఘకాలము మౌనములో నుండుటచేచ శ్రీ స్వామి వారిని "మౌన స్వామి" అని కూడా పిలుచు చుండెడివారు.ధవళేశ్వరమందలి ఆ కొండ గుహలోనే శ్రీ స్వామీజీ జీవ బ్రహ్మైక్యాను సిద్ధిని బడసిరి. తదనంతరమే వారి అనుభవైక బోధామృతమును లోకకళ్యాణార్ధమై తమ దరిచేరువారికి పంచిపెట్టుచు శిష్యజనులుగా తీర్చిదిద్దిరి.ధవళేశ్వరమునుండి మద్రాసు ప్రయాణించుచూ, మార్గ మధ్యములో విజయవాడలోని బుద్ధవారి శివాలయములో కొలది దినములు బసచేసి తమ సహజ వేదాంతప్రభోధ ఝుంఝూంమారుతముతో నచ్చుటకు చేరు వేద పండితులను ప్రభావిత మొనర్చిరి క్రమ క్రమముగా తత్వ జిజ్ఞాసులు అధికమగుటచచే, విజయవాడలోని భవానీపురంలో కీ॥ శే॥ శ్రీ ఓగిరాల రామమూర్తి శ్రీ కోట మల్లయ్య, శ్రీ సీతాపతి, శ్రీమతి లక్ష్మీనరసమ్మ మొదలగు ప్రధమ శిష్యుల సమర్పణలతో క్రీ॥ శ॥ 1958లో నొక పెద్ద యోగజ్ఞానాశ్రమ స్థాపన జరిగినది.ధవళేశ్వరములో నుండగా శ్రీమతి బత్తుల వెంకాయమ్మ గారి ఆఖండ, ఆచంచల సేవ మిక్కిలి కొనియాడదగినది.విజయవాడలో నొక పెద్ద ఆశ్రమము వెలసియూ, ఉత్తరాంధ్రజనుల పూర్వజన్మ, సుసంస్కార ప్రభావమేమోగాని శ్రీ గురరుదేవులకు విజయనగరంజిల్లా కామన్నవలసలో మరియొక ప్రశాంత స్థలము కావలసి వచ్చినది. అందులకై పురిపాక వేసికొనియయున్న నొక బ్రాహ్మణుని వద్ద అడిగినదే తడవుగా స్థలమునుకొని వారి సద్గురువులు, మన పరమ గురువులునగు శ్రీ స్వామి శివానంద పరమహంస వారి ఛాయా చిత్రమును స్థాపించి, యావత్ ప్రపంచమునకు మకుటాయమానమగు యోగ జ్ఞానాశ్రమమును స్థాపించి,శిష్యులకు తమ స్వానుభవమును ప్రస్థానత్రయ గ్రంధ(బ్రహ్మ సూత్రములు,ఉపనిషత్తులు, భగవద్గీత)సారమును నిరంతరము తమ అసమానవాక్ప్రజ్ఞా పరంపరల ద్వారా అనతి కాలంలోనే,అతి సులభశైలిలో,తమ నాశ్రయించిన బహువిధపజ్ఞా దురంధరులగు శిష్యులకు బోధించుచుండెడివారు."అద్వయం సమసు ప్రాప్యజడవల్లో కమాచరేత్" అనుశృతి ననుసరించి బ్రహ్మగాను గాన్పించుచూ క్రీ॥ శ॥ 1963 నుండి 1975 వరకు సుమారు పండ్రెండు వత్సరములు కామన్నవలసలో ప్రపంచమునకు దూరముగా గడిపిరి,పిదప వారి యోగామృత రససుగంధ మాధుర్యములను ఆనతి కాలంలోనే మధులుబ్ధ శిష్యకోటి ఆఘ్రాణింప మొదలిడినది.వారి వేదాంత సందేశములు ఆదునిక సైంటిష్టులను,డాక్టర్లను లాయర్లను,హేతువాదులను, నాస్తికులను పండితులను,సకల విద్యాకోవిదులను తృప్తికరముగా, సహేతుకముగా నిస్సందేమ జనకముగా సమాధాన పరుచుటచే ప్రాణాయామ్యోపదేశములు దినదినమునకు అధికములుగా వచ్చినవి.

భగవద్గీత పారాయణ మనగా కేవలము శ్లోక పఠనము కాదనియూ, ఓంకార స్వరము (ప్రాణాయమం ద్వారా జనించునది)లేక ప్రణవధ్వనిని సుషుమ్నా మార్గము గుండాపైన గల బ్రహ్మరంధ్రము వరకు ప్రయాణము చేయించి సమీరణము చేయించుట(రంగరించి ఆత్మయందు కలుపుట)

యనియూ, అట్లు చేయుట ద్వారా అల్పశక్తి గల జీవుడు అనంతశక్తి గల ఈశ్వరునిగా తాదాత్మ్యము జెందుననియూ,తన ప్రాణముపైకి (ఉర్ధ్వమునకు) పోయినచో తన ఆత్మయే తనకు బందువనియూ,క్రిందికి వచ్చినచో తన ఆత్మయే తనకు శత్రువు అనియూ (ఉద్ధరేదాత్మనాత్మాం... రిపురాత్మన:) యోగియే కర్మ ఫలత్యాగము చేసి తానుజేయు కర్మలయందు తాదాత్మ్యము చెందక, మనస్సు నెల్లప్పుడునూ అంతర్ముఖము జేసి, తన యాత్మయందే బాదుకొలిపి,కర్మ ఫలత్యాగము చేయుట ద్వారా కర్మ ఫలమును భవింపననావశ్యకత కలుగుటచే పునర్జన్మ రహితుడు కాగలడనియూ, తన ప్రాణశక్తి యొక్క ఊర్ధ్వ అధోగమనముల ననుసరించి సత్వరజస్తమో గుణములు కలుగుచున్న వనియూ త్రిగుణాత్మకమగు మాయను దాటవలెనన్న ప్రాణాయమము ద్వారా ప్రాణమును సంపూర్ణముగా భ్రూమధ్యములోలయము చేయవలెననియూ,సర్వరోగములకకు కారణం కఫమేననియూ,కఫసంహారినియగు యోగాగ్నియే సర్వరోగ వినాశిని యనియూ,జా&ఒనాజ్ఞానములు మనలో గల జ్ఞాన జ్యోతిస్సు(MentalEnergy)ననుసరించి యుండుననియూ,ప్రాణాపాన సంఘర్షణ ద్వారా అజ్ఞాన తమము నశింప, ఆదిత్యుని వంటి జా&ఒనజ్యోతియే మిగులుననియూ,ప్రాణ చలనమే మనశ్చలనమునకు కారణమగుచుండ మూలకారనమగు ప్రాణవాయు నిరోధముకానిదే పూజ,స్తోత్ర,జప,ధ్యానాదులవలన మోక్షము కలుగదనియూ భగవద్గీతయందు పద్దెనిమిది అధ్యాయములలో పద్దెనిమిది మార్గములు చెప్పబడలేదనియూ వివిధ నామములతో చెప్పబడు యోగమే ఏకైక మోక్ష సాధనమనియూ, శృతి,యుక్త్యాను భూతులతో శ్రీ రామానంద యోగీంద్రులు తమనాశ్రయించు శిష్యులను పులకాంకితులుగా జేయుచూ,సమయ సంధర్భో చితములుగా వారి సేవలనొందుచూ,ఆజన్మాంతము వారిని జ్ఞప్తి యందుంచుకొను విధముగా శిష్యులనేక నవనీత పద జాలములతో అనుగ్రహించుచూ,కామన్నవలసను కలియుగ బృందావనమముగా జేసి,వాగామృతమము భావియుగములలో దావానలము వలె వ్యాపించునని అనుగ్రహించి, తగు శిష్యులకు తగు బాధ్యతలను ఒప్పగించి, తొంబది యొక్క సంవత్సరములు వరకు జీవన్ముక్తునిగా జీవించి, తే 1-3-1993 ది మంగళవారంనాడు సాయంత్రమము గం॥ 6-33 ని॥లకు మహా సమాధి నొంది,సర్వభూతాంతర్జ్యోతియై వెలుగొందుచున్నారు.

కావున మోక్షర్ధులగు వారు అనుభవము లేని వారి యొక్క భగవద్గీతా వ్యాఖ్యల జదివి సంశయగ్రస్తులుగాక ప్రాణాయామము నభ్యసించుచూ శ్రీ మద్గురువరరేణ్యుల వారి భగవద్గీత ఆంధ్ర టీకా తాత్పర్యములను జదివి ఆనంధా మృతము గ్రోలుదురని ఆకాంక్షిస్తూ.

ఇట్లు
భగవత్పూజ్య పాదాచార్య బ్రహ్మర్షి
సద్గురు శ్రీశ్రీశ్రీ స్వామి రామానంద
పరమహంస వారి పాదరజో రేణువు

డా॥ వండాన వెంకటేశ్వరరావు

# మానవులు-మానవాతీతులు

ఓం నమో నారాయణాయ నమ:

అవతార పురుషులు, మానవులు మానవతీతులు యిట్లు మూడు విధములగు శరీరధారులు గలరు. ఈశ్వరుడే లోకోపకారార్థం వాటికి అవసరమగు శరీరములను తీసికొనును.కాని అటట్టి అవసరములు పూర్తి కాగానే యట్టి శరీరములను విడిచి, తన పూర్వస్థితియగు ఈశ్వరశరీరమములో యుండు వారిని అవతార పురుషులని చెప్పుదురు. శ్రీ రామచంద్రమూర్తి,శ్రీ కృష్ణపరమాత్మ - వీరు అవతరించగనే వారు తల్లులగు కౌసల్యాదేవికిన్ని,దేవకీదేవికిన్ని నిజస్వరూపములను జూపించి, పిదప మానవశరీరములను ధరించునట్లు రామాయణమునను, భాగవతమునను గలదు.

మానవులనగా మననశీలురని గ్రహించవలయయును.మననశీలురనగా నిత్యానిత్య వస్తు విచారణాశక్తి గలవారని భావము.కాని నిత్యానిత్య వస్తు విచారణజేసి నిత్యమగు వానిని యెరుంగనివారలు మూఢులనియు,పశుసమానులనియు యెరుంగవలయును.

శ్లో॥ ఆహారనిద్రా భయమైధునాని
సామాన్యమేతత్పశుభిర్నణామ్
జ్ఞానం నరాణామధికో విశేషో
జ్ఞానేనహీన: పశుభిస్సమాన: (ఉత్తరగీత)

మానవాతీతులనగా నిత్యానిత్య వస్తు విచారణ చేసి నిత్యమైన వానిని యెరింగి,శృతి ప్రమాణమముల ననుసరించి,తపస్సుచేసి,అతీతశక్తిని యనగా మాయాతీతశక్తిని(సత్యమగు బ్రహ్మమును)పొందినవారిని తెలియవలయును.

శృతి : బ్రహ్మైన సత్య శబ్దార్థ:

"సత్యపదమునకు శాశ్వతమగు బ్రహ్మమని భావము" వీరిని ఋషులని చెప్పుదురు.ఉదా: వశిష్ఠ,విశ్వామిత్ర,వాల్మీకి మొదలగు వారు వీరు వేనిననుసరించి,తపస్సుచేసి, ఋషులయిరో,అవి వారల తపస్సులకు కారణమగుచుండగా,వానిని ఋషుల భావమని తలంపరాదు,ఋషులగుటకు గల విద్యను ఋషుల భావమని, యెరుంగువారు మూఢులే యగుదురు.గనుక శృతులు లేక ఉపనిషత్తులు ఋషుల భావములకు అతీతముగానుండును.అవతారపురుషులగు వారిచే బోధింపబడినవియును,ఋషులచే బోధింపబడినవియును ఆగునవి వేదవాక్యములుగా భావించి, ప్రవర్తించువారలు దేవతాంశ సంభూతులను, అట్లు కానివారు రాక్షసాంశ సంభూతులను యగుదురు.

అవతార పురుషులగు శ్రీ కృష్ణపరమాత్మచే బోధింపబడినది భగవద్గీతాశాస్త్రము.ఇందువలననే దానికి భాష్యకారులగు శ్రీ శంకరభగవత్పాదులవారు భాష&యం వ్రాస్తూ యుండగా "ఈశ్వరోవాచ"యని పలికిరి.అనగా ఈశ్వరుడు చెప్పిన విషయమని శ్రీ శంకరాచార్యులంతటివారు గూఢ శ్రీ కృష్ణ భగవానుని ఈశ్వరుడని యెరిగి యట్లు వ్రాసిరి.గనుక యటువంటి భగవద్గీతలో

శ్లో॥ ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయం ।
వివస్వాన్మనవే ప్రాహమను రిక్ష్వాకవేబ్రవీత్ ॥
ఏవం పరంపరా ప్రాప్తమిమం రాజర్షయో విదు: ।
సకాలెనేహ మహతా యోగో నష్ట: పరంతప ॥
స ఏవాయం మయాతేవ్యయోగ: ప్రోక్త: పురాతన: ।
వక్తోసి సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥
అర్జున ఉవాచ:
అపరం భవతో జన్మ పరంజన్మ వివస్వత: ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥
శ్రీ భగవాన్ :
బహూని మే వ్యతీతాని జన్మాని తవచార్జున ।
తాన్యహం వేదసర్వాణి నత్వం వేత్థ పరంతప ॥
అజోపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోపిసన్ ।
ప్రకృతిం స్వామధిష్టాయ సంబవామ్యాత్మ మాయయా ॥

(భగవద్గీత 4వ అధ్యాయం 1 నుండి 6వ శ్లో.)

"నాశము లేని ఈ యోగమును నేను పూర్వము సూర్యునికి ఉపదేశించితిని.అతడు తన పుత్రుడగు మనవునకును,మనువు తన పుత్రుడగు ఇక్ష్వాకునకును దానినుపదేశించిరి,అర్జునా ! ఇట్లు వంశక్రమమున ఈ యోగము కాలక్రమముగా మరుపపడినది.పురాతనమగు ఆయోగమునే నేడు నేను నీకు వివరించితిని.నీవు నాకు భక్తుడవు,మిత్రుడవు గనుక ఈ పరమ రహస్యమును నీకు ఉపదేశించితిని. భక్తుడే జ్ఞానోపదేశమునకు అర్హుడు కాగలడు."

"కృష్ణా ! సూర్య భగవానుని జన్మ సృష్ట్యాదియందు గదా !నీవన్నచో 28వ ద్వాపరయుగమందలి వాడవు.నీవెపుడో కోట్ల కొలది సంవత్సరములకు పూర్వము ససూర్యునకు ఉపదేశించుట ఎట్లు పొసగును?యిది అసందర్భముగ లేదా ? ఈ&బ్రహ్మ కల్పమందు సృష్టి ప్రారంభమై సుమారు రెండువందల కోట్ల సంవత్సరము లైనదని చెప్పుదురు.కాలములో ఇంత వ్యత్యాసము గల వైవస్వంతునకు నీకును ఎప్పుడెట్లు సంబంధము కలిగినది అని అర్జునుని సందేహము.

శ్రీ భగవాన్ : ఓయి అర్జునా ! నీకును, నాకును అనేక జన్మలు గతించినవి. కాని నేను ఈశ్వరుడగుట వలననే అన్నియు నెరుంగుదును.నీవన్నచో జీవుడవగుటవలన అవి యెరుంగ జాలవు. కాని నేను పుట్టుక లేని వాడనైనను సర్వ భూతములగును ఈశ్వరుడనై,నేను ప్రకృతిని అధిష్టానము చేసికొని, నామాయచేత నేను పుట్టుచున్నాను.

ఈశ్వరునికి మాయ తన స్వాధీనమములో గలదు.జీవుడు మాయాస్వాధీనములో గలవాడు గనుక స్వతంత్రుడు కాడు.

శ్లో॥ లోకేస్మిన్ ; ద్వివిధా నిష్ఠా పురాప్రోక్తె మయా నఘ !

జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్ ॥

( భగవద్గీత 3 అ. 3 శ్లో )

ఓయి అర్జునా ! ఈ లోకములో మోక్షము కొరకు అనాది నుండి యనగా సృష్ట్యాదినుండి నావే రెండు నిష్ఠలు చెప్పబడినవి,

1. సాంఖ్యులకు జ్ఞానయోగము చేతను.

2. యోగులకు కర్మయోగము చచేతను చెప్పితిని.

ఇచ్చట గూడ "పురా" పదప్రయోగము చేసినందున పై చెప్పిన విధముగా కాలనిర్ణయం లేదని యెరుంగవలెను.ఈ రెండు నిష్టలు యిప్పుడు నీకు గూడ చెప్పచున్నానని భావింపవలయును.

మరియును సృష్ట్యాదినుండి యిప్పటివరకును మార్పు లేదనియయును, ,ముందు గూడ మార్పులుండపనియును గ్రహింపవలయును గనుక ఈశ్వరవాక్యమిట్లుండగా ఇతరత్రా మార్గములకు తావులేదని గ్రహింపవలెను గదా ! గనుక అన్య మార్గములు ఎవరయినను బోధించి యున్నను అవి అశాస్త్రీయములే కాగలవు.శాస్త్రములు ప్రమాణములనియూ యెరుంగవలయును.అశాస్త్రీయములు అప్రమాణములనియూ యెరుంగవలయును.అటు అశాస్త్రీయ బోధనలను విని అనుష్ఠించిన వారలకు ఇహ పరములలో గూడ సుఖములుండవనియు భగవద్గీతలో గలదు.గనుక అవతారపురుషులున్నూ,ఋషులున్నూ బబోధించినవి వేదములు గనుక అనుష్ఠేయములు కాగలవు.

కర్మలకు అధికారులు ఎవరు ?

వేదములు తెలిసికొని,అందులో చెప్పిన విధానములు అనగా క్రియలు మాత్రం యెరింగి,కర్మల ఆచరించినంత మాత్రము చేత కర్మఫలములు లభ్యం కాగలవా ?కాని సర్వకర్మలును వాటి ఆరంభము లోనే అనగా సుకల్ప కాలమములోననే దోష యుక్తములని భగవద్గీతలో చెప్పబడియున్నది.

శ్లో॥ సర్వాంఅంభామి దోషేణ ధూమేనాగ్ని రివావృతా:

( భగవద్గీత -18 : 48 )

గనుక దోషములును కలుగచేయు యజ్ఞ,యాగ,తపోదానాది కర్మలచే మమేలు ఎట్ల్కులుగును ?ఒక్క జీవి కూడ ఒక్క నిమిషమైననూ కర్మలు ఆచరింపక యుండలేడని గీతావచనమున కనబడుచున్నది.

శ్లో॥ నహి కశ్చిత్ క్షణముసి జాతు తిష్ఠ త్యకర్మకృత్

( భగవద్గీత - 3 : 5 )

ఇందువలన మానవులకు దోషము కలుగజేయు కర్మలయిననను వాటిని యాచరించచక యయుండలేరనియయు బోబధపడుచున్నది.గనుక మానవులు దోషములును కలుగచేయు కర్మలాచరించి పతనము నొందవలెను గదా ! యిట్లుండగా యజ్ఞ,దాన,తప: కర్మలు మానరాదనియయు,చేయు దగినవినియు భగవద్గీతలో కలదు.

శ్లో॥ యజ్ఞ దాన తప: కరన త్యాజ్యం కార్యమేవతత్

యజ్ఞో దానం తపశ్చైవ పాపనాని మనీషిణాం

( భగవద్గీత - 18 : 5 )

పై శ్లోకము ననుసరించి ఈ యజ్ఞదానతప: కర్మలు మనిషి యగువానికి ఇది అపవిత్రములనియు భావముగా నున్నది.కారనమేమనగా

శ్లో॥ సహజం కర్మ కౌన్తేయ ! సదోషమపి న త్యజేత్

సర్వారంభాహి దోషేణ ధూమేనాగ్నిరివావృతా:

( భగవద్గీత - 18 : 48 )

సహజమగు కర్మలు దోషములయినను మానరాదనియు సర్వ కర్మలున్న ఆరంభములో, అనగా సంకల్పకాలములోనే దోషయుక్తములనియయు, యెట్లనగా పొగచే నగ్ని కప్పివేయబడినట్లు ఈ కామమము జ్ఞానమును కప్పివేసి,జీవులను మోహింపజేయును.

శ్లో॥ సంకల్ప మూల: కామావై యజ్ఞా సంకల్ప సంభవా:

( మనుస్మృతి )

సంకల్పము కలుగుటకు కారణం కామమనియు, "యజ్ఞ" అనుటచే యజ్ఞములు కూడ కామ ప్రేరితములనియు భావము.

శృతి : యజ్ఞా ద్దేవత్వ మాప్నోతి.

యజ్ఞ కాములై దేవత్వమును పొందుదురని బావము.కాని మనిషి మయి చేస్తే పవిత్రములు కాగలవు.

కామ ! జానామి తే మూలం సంకల్పాత్తత్వం ప్రజాయసే

సత్వాం సంకల్పయిష్యామి తేసమమేన భవిష్యసి (మహాభారతం)

ఓ కామమా ! నీ మూలకారణం నేను యెరుంగుదును.నీవు సంకల్పము నుండి కలిగితివి. నేను సంకల్పించను గాన నీవు నాకు ఎట్లు సంభవించెదవు. (శాంతి పర్వం)

మరియు

శృతి : యద్యద్ధి కురుతే కర్మ తత్తత్కా మస్య చేష్టితం

(బృహదారణ్యకోపనిషత్)

యేయే కర్మలు చేయుదురో అవన్నియు కామ ప్రేదితములే.

శ్లో॥ అథ కేన ప్రయుక్తోయం పాపం చరతి పూరుష: ।

అవిచ్చిన్నపి వార్ష్ణేయ ! బలాదివ నియోజిత: ॥

( భగవద్గీత - 3 : 36 )

కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవ: ।

మహాశనో మహాపాప్మా విద్యే న మిహ వైరిణం ॥

( భగవద్గీత - 3 : 37 )

పురుషులు దేనిచే ప్రేరేపితులై పాపములు చేయుచున్నారు ?పాపము చేయనిచ్చ లేని వారలు గూడ బలాత్కారముగ పాప కార్యాచరణము చేయుచున్నారెందుచేత ? అని యర్జునుడు శ్రీ కృష్ణపరమాత్మను అడుగగా శ్రీకృష్ణ భగవానుడిట్లు చెప్పెను.వాటికి కారణము యీ కామక్రోధములే యివి రజోగుణమునుండి కలిగినవి.ఈ కెఆమము అగ్ని వలె తృప్తి నొందినది.అగ్నిలో కట్టెలు వేస్తూ వుండగా,మరల మరల కోరుచూనుండును.వీటినే మహా పాపమని యెరుంగవలెను.ఇవి రజోగుణమమునుండి ఉద్భవించిన పని భగవద్గీతలో చెప్పెను.

"రజ: కర్మణి బారత" ( భగవద్గీత - 14 : 16 )

సత్వం సుఖే సఙ్జయతి ( భగవద్గీత - 14 : 9 )

అనియు గీతావచనములగుట చేత దుఖ:ము పాపఫలమమున్ను,సుఖము పుణ్య ఫలమమున్ను కాగలవు. ఇందువలన సత్వ గుణముకల వారు మాత్రమే పుణ్యజీవులని యెరుంగవలెను.

శ్లో॥ సాత్వికీ: పుణ్య నిష్పత్తి: పాపోత్పశ్చ రాజసీ

(వేదాంత పంచదశి)

రజోగుణము కలవారలు పాపం గలవారనియు,సత్త్వ గునం కలవారరు పుణ&యం గల వారనియయు భావమము.

శ్లో॥ "సత్వాత్సంజాయలే జ్ఞానం" ( భగవద్గీత - 14 : 17 )

శృతి : అభేదదర్శనం జ్ఞానం ( మైత్రేయ్యుపనిషత్ )

గనుక సత్వగునం కలవారలు ఆత్మ దర్శినులు కాగలరు. వారు మాత్రమే పుణ్య జీవులనియు శాస్త్రముచే చెప్పబడుచున్నది.

యోగము చేత రజోగుణము శాంతి నొంది సత్వగుణము కలుగును గనుక యోగము జ్ఞానమును కలుగజేయయును ఇందువలననే భగవద్గీతలో,

శ్లో॥ "నహి కళ్యాణకృత్కశ్చిత్ దుర్గతిం తాతగచ్ఛతి"

( భగవద్గీత - 6 : 40 )

శుభకార్యములు చేయువారు దుర్గతిని పొందరని యెరుంగవలె.ఇచ్చట కళ్యాణకృత్ అనే పదము యోగమునకు ఉపయోగపడినది గనుక యోగులు పుణ్య జీవులు కాగలరు.గీతలో యోగ జ్ఞానములు రెండున్నూ వేరుకావనియు,ఇవి రెండున్ను వేరని వివేక హీనులు అందురని గలదు.గనుక యోగులయి కర్మలు చేసినందున అవి నిష్కామ కర్మలు కాగలవు జ్ఞానులు లేక యోగులు మాత్రమే కర్మలయందు అధికారులు కాగలరనియు, అట్టివారలు చేయు కర్మలు మాత్రమే నిష్కామ కర్మలు కాగలవనియు, అట్టి వారలచే చేయబడు కర్మలకు మాత్రమే ఫలసిద్ధి కలుగుననియూ యెరుంగవలెను.

శ్లో॥ సమ్యక్ దర్శన సంపన్న: కర్మ భిర్నని బధ్యతే ।

దర్శనేన విహీనస్తు సంసారం ప్రతిపద్యతే ॥ ( శృతి )

బాగుగా ఆత్మ దర్శనులు మాత్రమమే కర్మలచచే కట్టబడరు.కాని ఆత&్మ దర్శినులు కాని వారు సంసారమునకు కట్టుబడుదురు.కర్మచే పాపమము కలుగుననియు,అట్టి కర్మలు మానవులెవరున్న ఒక్క నిమిషకాలము గూడ మానలేరనియు భగవద్గీతలో బోధించుట చేత మానవులు కాలము గూడ మానలేరనియు భగవద్గీతలో బోధించుట చేత మానవులు తరించేచ మార్గములు కర్మలు కావని ప్రత్యక్షముగా ఋజువగుచున్నది.కాని కర్మలు చేయు విదము వేరే కలదని భావింపవలయును.

శ్లో॥ ఏషా తేధిహితా సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాంశృణు ।

బుధ్యాయయుక్తో మయాపార్థ ! కర్మబంధం ప్రహాస్యసి ॥

( భగవద్గీత - 2 : 39 )

అర్జునా, నీకు ఆత్మజ్ఞాన విషయములను బోధించితిని ఇంక ఏ బుద్ధియోగముచే కర్మ బంధమములను విడువగలవో యట్టి బుద్ధియోగమమును చెప్పుచున్నాను. వినుము

ఈ బుద్ధియోగము జ్ఞానము కాదనియు,కర్మయు కాదనియు యోరుంగవలె కారణం : జ్ఞానమును నీకు బోధించితిననియు, "కర్మ బంధములనుండి తప్పించగలదో" యని చెప్పుటచే ఈ బుద్ధి యోగము కర్మకాదనియు,కర్మలు బంధములను కలుగజేయుననియు బోధపడుచున్నది. ఈ బుద్ధియోగము వేరే మార్గమనియు,కర్మబంధముల నుండి నివృత్తిని కలుగజేయునదియనియయు గ్రహించవలెను.

యోగస్థ: కురు కర్మాణి సంగం త్యత్వా ధనుంజయ

( భగవద్గీత - 2 : 48 )

అర్జునా ! నీవు యోగస్థుడవు అయి కర్మలనాచరించుము.అట్లు ఆచరించినందున కర్మ బంధములను విడువగలవు.

యుక్త: కర్మ ఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీం

ఆయుక్త:కామ కారేణ ఫలే సక్తో నిబధ్యతే ( భగవద్గీత - 5 ; 12 )

బుద్ధియుక్తో జహాతీవా ఉభే సుకృత దుష్కృతే

తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగ: కర్మసు కౌశలమ్ ॥

( భగవద్గీత 2 : 50 )

కర్మజం బుద్ధి యుయక్తాహి ఫలం త్యక్త్వా మనీషిణ:

జన్మ బంధ వినిర్ముక్తా: పరం గచ్ఛంత్యనామయం

(భగవద్గీత 2 : 51 )

దూరేణ హ్యవరం కర్మ బుద్ధియోగాద్ధసంజయ

బుద్ధౌ శరణమన్విచ్ఛ కృతణాఫలహేతన ( భగవద్గీత 2 : 49 )

యుక్తుడగువాడు కర్మలయందుగల ఫలములను విడిచి,నిష్ఠయందు పుట్టిన అనగా యోగనిష్టయందు కలిగిన శాంతిని పొందును. యుక్తుడు కానివాడు కామప్రేరితుడయి ఫలములయందు కోరిక కల వాడయి వాటిచే కట్టుబడును. యోగయుక్తుడయినవాడు మాత్రమమే కర్మఫలమములను విడువగలడని బోధించుట చేత ఇతరులెవ్వరును కర్మఫలములనుండి విముక్తులు కాలేరని గ్రహింపవలెను.

యుక్తుడనగా సమాహిత చిత్తుడని శంకరభాష్యములలో గలదు. కాని సమామితచిత్తము కలుగుటకు మార్గములు కావలెను గదా !

ప్రాణాద్యనిల సంశాంతౌ యుక్తియే పదమాగత:

( యోగవాశిష్ఠం )

ప్రాణాది వాయువుల వృత్తులు శాంతినొందిన యెడల యుక్తుడు కాగలడు.వాటికి యోగమార్గము ఉపాయము కాగలదు. మరియు బుద్ధి యుక్తడయినవాడే సుకృతదుష్కృత ఫలములను విడువగలడు.అందువలన అర్జునా ! నీవు యోగమును ఆచరింపుము.యోగకర్మల యందుగల నేర్పరితనము,అనగా కర్మలు స్వయముగా బంధము గలవి కనుక యోగముతో గూడి కర్మలాచరించినందున కర్మ బందములనుండి విముక్తునిగా చేయును. వాటిని బలపరచుచూ శ్రీకృష్ణ భగవానుడు బుద్ధియుక్తుడయినవాడు కర్మయందు గల ఫలమును విడిచి,వవేకియై జన్మబంధముల నుండి విముక్తుడయి,ఆద్యంతరహితమగు ఆత్మను పొందును.గనుక ఓయీ అర్జునా ! ఈ బుద్ధియోగముతో కూడిన కర్మల కంటె ఫలాపేక్షతో చేసిన కర్మలు చాల నికృష్టములయినవి.అందువలన సమబుద్ధి నాశ్రయించి కర్మలను ఆచరింపుము. పలాపేక్షతోగూడి చేసి నందున చెడిపోగలవు.

బుద్ధియోగమును ఆశ్రయించని వారందరును చేయయు కర్మలు ఫలాపేక్షకలవైయుండును.గనుక షలాపేక్ష లేక కర్మలనాచరింప వలెనన్న యోగనిష్టను కలిగియుండవలెను.

"యుకతం:, యోగ, బుద్ధియుక్త:,బుద్ధియోగము" యివన్నియు యోగమునకు పర్యాయ పదమములనియే యెరుంగవలయును-

ఇంద్రియనిగ్రహములేనిదే పూజలనుకాని, ఏ కర్మలు గాని ఆచరింపరాదు.

ఆస్తి చేదింద్రియక్రాంతి: కిం ప్రాప్యం పూజనై: ఫలం

నాస్తి చేదింద్రియక్రాంతి: కిం ప్రాప్యం పూజనై: ఫలం

(యోగవాశిష్ఠము)

ఇంద్రియనిగ్రహములేని పూజలలో ప్రయోజనము లేదనియు, ఇంద్రియ నిగ్రహమున్నందున పూజలు చేయనవసరము లేదనియు బావము-

శృతి : శౌచమింద్రియ నిగ్రహమ్ (మైత్రేయయ్యుపనిషత్)

"ఇంద్రియ నిగ్రహము శౌచము కాగలదు". ఇంద్రియ నిగ్రహములేనివాడు అశౌచము గలవాడు కాగలడు గనుక అశౌచముగలవాడు చేయు కర్మలు అపవిత్రముగా నుండును. అట్టివాడు కర్మలకు అధికారి కానేరడు మరియు.

శ్లో॥ నహ్యనధ్యాత్మ విత్కశ్చిత్ క్రియాఫలముపాశ్నుతే-

(మానవచనం)

ఆత్మజ్ఞాని కానివాడు చేయు కర్మలచే వాని ఫలములు అభ్యము కావు.

శృతి : యదేవ విద్యయా కరోతి శ్రద్ధయో ఉపనిషదిదం తదేవ వీర్య వత్తరం భవతి -

"ఏక కర్మలు శ్రద్ధ కలిగి,ఆత్మజ్ఞానము కలిగి, ప్రమాణముననుసరించి చేయుదురో,అట్టి కర్మలు మాత్రమే వీర్యవత్తరములుగా నుండును.అనగా కర్మ ఫలములను యిచ్చును.ఇందువలననే దశరథ మహారాజునకు సంతానము లేనందున పుత్రకామేష్ఠియాగము చేసినందున పుత్రుడు కలుగునని వశిష్ట మహర్షి యాజ్ఞాపించ,ఆయాగమును చచేయుటకు అధికారి ఋష్య శృంగుడేననియు,గనుక వారిని రప్పించి,పుత్రకామేష్ఠి యాగము చేయించి,పుత్రులను బడిసినట్లు రామాయనములో గలదు. ఆ ఋష్యశృంగుడు మహాజ్ఞాని.వారికి వస్తు జ్ఞానం లేదు. ఏమాత్రమున్ను భేదబుద్ధి లేనివారు.దీనివలన గూడ ఇంద్రియని గ్రహం కలిగిన బ్రహ్మజ్ఞాని మాత్రమే కర్మలకధికారియని బోధపడుచచున్నది.మరియును నహుషుడు 100 అశ్వమేధ మహాయజ్ఞనములు ఇంద్రపదవి కొరకు చేసియూ,ఇంద్రలోకమునకు వెళ్ళినను ఇంద్రపదమును అనుభవింపకపోగా కొండచిలువ పాముగా నుండవలసినట్లున్నూ, నృగమహా

రాజు అనేక గోవులకు కొమ్ములుకున్నూ, కాళ్ల డిక్కలకున్నూ బంగారు తొడుగు తొడిగించి,అనేక బ్రాహ్మణులకు దానములొనర్చిననూ ఊసరవెల్లిగా పాడునూతిలో నివసించవలసి వచ్చినట్లుగాను భాగవతములో గలదు. కారణం : సమత్వబుద్ధి లేక రజోగుణయుక్తులై, పుణ్య కర్మల నాచరించిననూ పాపఫలము పొందవలసి వచ్చినది.

సమత్వబుద్ధి యోగము వలన కలుగునని యిదివరలో చెప్పబడినది. గనుక యోగికి మాత్రమే కర్మలయందు అధికారము గలదు.

మరియును సర్వకర్మలయందున్ను,నిత్య కర్మానుష్ఠానములోను ప్రాణాయామమము విధించియున్నది. కారణం : ప్రాణాయామమము కర్మ సాధనలకవసరమని బావము. కారణం మనసు,పదార్థముతో సంబంధించినందున ఆ మనస్సు మలినమగును.గనుక మలిన మనస్సుతో కర్మలాచరించినందున వాటి ఫలము సిద్ధింపదని వేదాభిప్రాయమై యున్నది.

శ్లో॥ ప్రాణాయామ విశుద్ధాత్మా యస్మాత్ తత్పరం

తస్మాన్నాత: పరం కించిత్ ప్రాణాయామాదితిశృతే

ప్రాణాయమము చేత శుద్ధాంత:కరణము కలవాడై తనలోనున్న ఆత్మను జూచును. అందువలన ప్రాణాయామము కంటె పవిత్రమైనది తదన్యము లేదని శృతులు పలుకుచున్నవి.

రుద్రుడై రుద్రుని పూజించవలెననియూ, విష్ణువై విష్ణువును పూజింపవలెననియూ వేదశాస్త్రములలో కలదు.గనుక కర్తృత్వాద్యహంకారముతో కర్మలనాచరించినయెడల వాటి ఫలము ఎన్నడును కలుగదని, యింకనూ అనేక శాస్త్రములు గలవు. ప్రాణాయామ విషయము గురించి ముందు వివరించబడును.

# యో గ ము

యోగమనగా "సంయోగో యోగ ఉచ్యతే" రెండింటి కలయిక యోగమని అర్థము.

"రెండింటి" యనగా ప్రాణాపానముల కలయిక, ఈ ప్రాణాపానముల కలయిక వలన జ్ఞానము కలుగును. ఈ విషయములను గురించి శ్రీకృష్ణపరమాత్మ భగవద్గీతలో

స్పర్శాన్‌కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాంతరే భ్రువో: ।

ప్రాణాపానౌ సమౌ కృత్వానాసాభ&యంతర చారిణౌ ॥

యతేన్ద్రియ మనోబుద్ధిర్మునిర్మోక్షపరాయణ: ।

విగతేచ్ఛా భయక్రోధా యస్సదా ముక్త ఏవన: ॥

( భగవద్గీత 5 అ 27, 28 శ్లో )

అని బోధించిరి. ముని అనగా ఆత్మానాత్మ విచక్షణా జా&ఒనము కలవాడై మోక్షేచ్ఛగలవాడు.బాహ్యవిషయములను బాహ్యములోనే విడచి చక్షువులను భ్రూమధ్యము లోపల యుంచి, ప్రాణాపానములను సమముగా చేసి, ముక్కు లోపలగల రెండు రంధ్రముల ద్వారా పైకి సంచరించునట్లు అభ్యసించినందున ఇంద్రియములు, మనస్సు,బుద్ధి స్వాధీనముగలవాడై, ఇచ్ఛా భయ, క్రోదములను విడచిన వాడు సదాముక్తుడు కాగలడు. "సదా" అనగా జీవించియుండగాను, దేహవిలయానంతరము ముక్తుడే యని తెలియనగును.

ప్రాణాపానములు రెండింటినీ ముక్కులోపలి రంధ్రముల ద్వారా పైకి సంచరింపజేసినందున యివి రెండును బ్రహ్మనాడీ ముఖమునగల రంధ్రమందు గలియును. పిదప ప్రాణమము ఏకముగా నుండి, బ్రహ్మరంధ్రము లోపలగల ఆత్మను దర్శించి,పాపవిముక్తుడై, ఆత్మయందు చేరి, ఆత్మాకారునిగా నుండును. అప్పుడు పైన చెపి&పన ఇంద్రియ మనోబుద్ధులు స్వాధీనమములై ఇచ్ఛా,భయ, &రకోధములు లేనివాడు కాగలడు. ఇవన్నియు జయించుటకు ప్రాణాపానములు ఐక్యము కావలెను. కాని యివన్నిటిని జయించి, ప్రాణజయము కొరకు ప్రాణాపానములను మముక్కు లోపల సంచరింపజేయమని కాదు కారణం.

ప్రాణాపానౌ నిశ్చయ బుద్ధ్యా హృదిరుద్ధ్వా

బిత్వా సర్వాన్ సంశయ బంధాన్ విషయోత్థాన్ (బ్రహ్మగీత)

"ప్రాణాపానములు ఐక్యమయినందున నిశ్చయమగు జ్ఞానము కలుగును అవి హృదయమునందు భేదించినందున సర్వసందేహములును, బంధములును విషయములును కలుగును."

శృతి : అపాన ప్రాణయోరైక్యం చిదాత్మానం సమాయ:

( అన్నపూర్ణోపనిషత్ )

"అపాన ప్రాణముల ఐక్యముచేత చిదాత్మ స్వరూపుడు" ప్రాణాపానగతులు రెండుగా నున్నందున ద్వైతబుద్ధి కలుగును.మనసునకు ఏకాగ్రత కల్గినందున ఆ మనసే జా&ఒనము కాగలదు. జ్ఞానము చేతనే ఆత్మను తెలిసి కొనవలెను.

శృతి : సాహిసర్వగతా సంవిత్ ప్రాణస్పందేన చాలత్యే ।

చిత్తైకాగ్రద్యతో జ్ఞానముక్తం సమముపజాయతే ॥

(ముక్తికోపనిషత్)

అంతటా వ్యాపించిన సంవిత్ (జా&ఒనము) అనగా మనసు. మనజ్ఞాన మనుతే" అని శృతి గలదు. మనసు జ్ఞానమని శృతి బోధించుచున్నది. ప్రాణస్పందనము చేత మనసు చలించుచున్నది. గనుక చిత్తము ఏకాగ్రత నొందినందున అనగా ప్రాణజయమువలన యదార్థజ్ఞానము కలుగుచున్నది.

శృతి : చిత్తే చలతి సంసారో నిశ్చలే మోక్షముచ్యతే

(యోగ శిఖోపనిషత్)

గనుక సంసారమునకు కారణం అనగా అజ్ఞానమునకు కారణం చిత్త చలనమే. చిత్తము నిశ్చలమయినందున మోక్షము కలుగును.చిత్త చలనమునకు ప్రానస్పందనమే కారణము. ప్రాణచలనమునకు అపానగతి కారణము.ప్రానము పైకి వెళ్ళుచుండగా అపానము క్రిందకు లాగినది.ఇందువలన ప్రాణచలనము కలిగినది. ఈందువలన జీవునకు విశ్రాంతి లేకయున్నది.

శృతి : ఊర్ధ్వం ప్రాణమున్న యత్యపానం ప్రత్యగస్యతి

(కఠోపనిషత్)

అపానాత్ కర్షతి ప్రానం ప్రాణోపానంచ కర్షతి
ప్రాణాపాన సమాక్షిప్తస్తదా జీవో న విశ్రమేత్

(ధ్యానబిందూపనిషత్)

పై జెప్పిన విధముగా యోగమును అభ్యసించచుటవలన అపానగతి నశించి,ప్రాణము నిశ్చలమగును. దానినే "చిత్తైకాగ్రత" యందురు.దానివలన జా&ఒనము గలుగును. అందువలననే "బుద్ధి యోగము"నియు "బుద్ధియయుక్త" మనియు "యోగ" శబ్దమునకు పర్యాయపదములుగా ఉపయోగించిరి. "బుద్ధి" అనగా జ్ఞానము కాగలదు. బుద్ధి యోగమనగా జ్ఞానమును  కలుగజేయు యోగమని గ్రహించవలయును. కారణం : "యోగ మార్గములు అనేకములు గలవు అందులో ఈ పై చెప్పబడిన వానియందు జ్ఞానము కలుగును.

వృత్తి హీనం మన: కృత్వా క్షేత్రజ్ఞం పరమాత్మని
ఏకీకృత్య విముచ్యేత ముఖ్యోయం యోగ ఉచ్యతే

(అష్టావక్ర గీత)

గనుక శ్రీకృష్ణ భగవానుడు ఈ యోగ మార్గమునకు ప్రాధాన్యము నిచ్చి,గీతలో సర్వత్ర యోగమును గురించి బోధించిరి.ఇట్లు ప్రాణాపానములను పైకిలాగి,అభ్యసించుటలో ఒక ధ్వని కలుగును. దానికి ఓంకారమనియు, నాదమనియు పేర్లు.

శృతి : ఓంకార పాదశో విద్యాత్ పాదోమాత్రా నసంశయ:
ఏకమాత్రా ద్విమాత్రాశ్చ విభేదత:
అర్ధమాత్రా వరాజ్ఞేయ అత ఊర్ధ్వం పరాత్పర:

(బ్రహ్మ విద్యోపనిషత్)

ఓ కారమునకు (ప్రణవమునకు)నాల్గుపాదములు గలవు. అవి విశ్వ, తైజస,ప్రాజ్ఞ, తురీయములు.

మొదటి మూడు (విశ్వ, తైజస, ప్రాజ) పాదములను ప్రణవ స్వరూపముగాను,నాలుగవదియైన తురీయము బ్రహ్మస్వరూపముగాను నుండును. ఇందువలనే ఈ ఓం కారమే మాత్రలనియు చెప్పబడుచున్నది. మొదట ఏకమాత్రముగా నుండి, అదియే రెండు మాత్రములుగా ఏర్పడినది. ఆ రెండింటిలో ఒకటి మూడు మాత్రలు అయినది. ఈ మూడింటిని ఏకముచేసి, పైనగల ఏక మాత్రను ధ్యానింపవలెను. యిట్లు ధ్యానించినందున (ధ్యానం) ధ్యానించువాడు (ధ్యాత థ్యానింపబడు అర్థము (ధ్యేయము) నందు గలియును.అప్పుడు ఏకత్వము సిద్ధించును ఏకముగా నుండును. అట్టి ఏకముగా నుండు స్థితియే అద్వైతము. ఏకమాత్రరెంగా కలుగుట వలన ద్వైతము కలిగినది.గనుక అద్వైత ప్రాప్తి యిట్లుగా గలుగును గాని,వేదాంతశ్రచనమువలన కాజాలదు.

యోగమునభ్యసించు కాలములో "యమము"ను నిత్యమును ఆచరించవలయును.

అహింసా సత్యమస్తేయం బ్రహ్మ చర&యము పరిగ్రహ:

(పతంజలి యోగసూత్రములు)

అహింస,సత్యము,తనకు గల వాటియందు తృప్తి కలిగియుండుట బ్రహ్మచర్యము, పరుల ధనమును స్వీకరింపకుండుట యివి ఎల్లప్పుడును అభ్యసింపవలె.మరియు యోగిని "రోగి"యని యెరుంగవలె రోగి యగువానికి పత్యము ఎంత అవసరమో యోగి యగువానికి కూడ పత్యము అంతే అవసరము కాగలదు. అవి ఏమనగా - చేదు, పులుపు ఉప్పు పదార్థములు, కారము ఇవి అధికముగా నుండరాదు. అనగా మితముగా నుండవలెను. శరీరము ఉష్ణాధిక&యము చెందునట్లుగా ప్రవర్తించరాదు. మరియు ఇంద్రియములకు బలమును కలుగజేయు ఆహారములను వర్జింపవలయును. కారణం :

శ్లో॥ బలవానింద్రియ గ్రామౌ విద్వాంసమపి కర్షతి

(జైమిని వాక్యము)

భగవద్గీతలో "ఇంద్రియాణి ప్రమాధీని హరంతి ప్రభసం మన:"

(భగవద్గీత - 2 ; 60)

ఇంద్రియములు చాల ప్రమాదము గలవి. అవి విద్వాంసుని మనసును కూడ విషయములందు బలాత్కారముగా ఆకర్షించును. కొందరు "తల్లిచేసినమేలు ఉల్లిచేయున"ని చెప్పుదురు - కాని అవి ఇంద్రియములకు బలమిచ్చును - ఇంద్రియనిగ్రహము కావలసినవారు వాటిని తప్పక మానివేయవలెను. ఇంకనూ ఇంద్రియములకు బలమును కలుగజేయు ఆహారములను సర్వదా వర్జించవలయును.

# ధ్యానమనగా  నేమి ?

ఒక దానియందు మనసును నిల్పుటను 'ధ్యానము' అని యందురు అట్లైనందున ఒక రాయినందు మనసును నిలి&చన చాలును కదా ! మన స్వభావమేమనగా అది దేనిని చింతించునో, ఆ రూపముగ మనసు మారును. కనుక రాయిపైనగానీ, ఒక విగ్రమము పైన గాని మనసును నిల్పినందున అది రూపముగా మారును. అందువలన కలిగిన లాబము ఏమి కలదు ?అట్లుగాదు. ద్యానము ప్రశాన్తముకొరకు చేయవలె. కాని ప్రశాస్తము లేకపోవుటకు కారనమేమి ? నానా విధములగు చింతలవలన. ఈ చింతలన్నియు ఎచటనుండి కలుగుచున్నవి ? మనసులోనుండి కలుగుచున్నవి. కనుక ఈ చింతలన్నియు మనసులోనే యుంటున్నవి. మనసుకు నిద్రయు, ఒకప్పుడు ప్రశాన్తతయు,తదితరసమయములలో అన్ని విషయములున్ను కనిపించుచున్నవి గనుక ఈ మూడుగుణములను మనసుకు గల గునములని ఎరుంగవలయునుగదా ! ఈ మూడింటిలో నిద్ర తమోగుణమున్ను, ప్రశాన్తము సత్త్వగుణమున్ను,విషయచింతలన్నియు రజోగుణమును కాగలవు. ఈ రజో గునము వలన కలిగిన చింతలు నశించుటకు,కన్నుమూసి కూర్చుండినందునగాని,మంత్రజపములచేత గాని నశించునని ఎచటనైన వేదశాస్త్రములలో గలదా ? ఇవి మూడును కలిసియుండుట చేతనే "మనస్సు" నామము కలిగినది. లేనందున ఈ మనస్సు "జ్ఞానమే" కాగలదు. ఒకచోట గల గునములను నశింపజేయుటకు ఆ స్థలమునెరింగి, అచ్చోటనే వాటికొరకు తగిన ప్రయత్నమును చేయవలెను.కాని కన్నుమూసి కూర్చుంటే చాలునా ? ఇట్లు భావించి, ప్రవర్తించువారలు మూఢులే కాగలరు, గానీ వివేకముగల వారలని ఎట్లు చెప్పగలము ?

ఒకరు చెప్పిన మాటలను నమ్మి,తాను వాటిని గురించి విచారించనందున పశుబుద్ధి గలవారని భావించవలయును. 'మనసు ప్రానముచే బంధింపబడి యయుండెను."

"ప్రాణబంధనం మి సౌమ్య మన:" (యోగవాశిష్టం)

ప్రాణచలనమే మనశ్చలనము కాగలదు.మనసు చలించినందున చింతలు కలుగును. గనుక మమనశ్చలనము (ప్రాణచలనమే) అశాన్తికి కారనము. ప్రాణచలనము చేతనే రజోగునము ప్రవృత్తి యందుండును ప్రాణము నిప్చలమైనందున అనగా, మనస్సు నిశ్చలమైనందున సత్త్వగుణము కలుగును. అప్పుడు మనస్సు శాంతినొందును.గనుక రజోగుణ స్వభావము వలన కలుగు విషయములున్నూ, వాటి వలన కలుగు చింతలున్నూ నశించి, &ప్రశాస్తము కలుగుటకు,కన్నులు మూసినందున చాలదు. ఏ మాత్రమము వివేకబుద్ధికల మానవులైనను దీనిని నమ్మలేరు. మనసును నిర్విషయముగా చేయుటకు ప్రాణజయమము తప్ప మరియొక ఉపాయమెట్లుండును ?

"ప్రాణశక్తి నిరోధేన మనో లీయతి రాఘవ" (యోగవాశిష్టం)

'ప్రాణశక్తిని నిరోధించినందున మనసు ఆత్మయందు లీనమగును.'

ఈ ప్రాణము రజోగుణ స్వభావము కలదని తెలిసికొనిన వారలు కొందరు మాత్రమే యుందురు.వేదములలోను,ఉపనిషత్తులలోను,భగవద్గీతలోను, ఇంకను అనేక శాస్త్రములను చక్కగా నెరంగి, వాటి పూర్వా పరములను విచారణచేసి, సాధనలు చేసి, అనుభవజ్ఞులయిన వారి వద్దకు వెళ్ళి విషయములను తెలిసికొనగ,శాస్త్రానుభవజ్ఞానములేని యంధుని వద్దకు వెళ్ళి, మార్గము తెలిసికొనగోరినందున అంధుడు అంధునికి దారి చూపినట్లు కాగలదు.

శ్లో॥ "తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే కార్యాకార్య వ్యవస్థితౌ"

( భగవద్గీత 16 : 24 )

శ్లో॥ "యశ్శాస్త్ర విధిముత్స్యజ్య వర్తతే కామకారత:
నస సిద్ధిమవాప్నోతిన సుకం న పరాంగతిం"

( భగవద్గీత 16 : 23 )

"అర్జునా ! శాస్త్రమును ప్రమాణముగా తీసుకొని, చేయతగిన దానిని, చేయరాని దానిని గ్రహించి, ప్రవర్తించవలెగాని శాస్త్రవిధులను దాటి, తన యిష్టము వచ్చినట్లు ప్రవృత్తించు వారలు కోరికలు గల వారై, ఇహపర లోకములలో సుఖము నందురు.

శృతి : "ఆచార్యో వేదసమ్పన్నో విష్ణుభక్తో విమత్సర:
యోగజ్ఞో యోగనిష్ఠశ్చ సదాయోగాత్మకశ్శుచి:"

(అద్వయతారకోపనిషత్తు)

"ఆచార్యుడు అనగా గురువు,వేదశాస్త్రముల నెరింగినవాడును,విష్ణువునందు భక్తి కలవాడును,మాత్సర్యము లేనివాడును,యోగము నెరంగి, యోగనిష్ఠగలవాడయి,యోగనిష్ఠలచే పవిత్రాంత: కరణము గలవాడయి - అనగా శుద్ధాన్త: కరణము గలవాడైయుండవలెను. ఇచ్చట "యోగజ్ఞ" అనేపద ప్రయోగమును,యోగముచే శుచిత్వమును పొందిన వాడని బోధించుటయున్ను, వీనిలో గల భావమేనగా - యోగములు కొన్ని కలవు గానీ,అందులో శుద్ధాన్త:కరణముగా చచేయు యోగమును అభ్యసించపలేనని భావము, విష్ణుభక్తి కలిగి మత్సరము లేని వాడైనను, యోగనిష్ఠలు అవసరమనియు శృతి భావము కాగలదు.

కన్నుమూసి కూర్చున్నందున నిద్రవచ్చుననియూ,కన్ను తెరచి కూర్చొనిన ఎదుటగల వాటియందు మనస్సు పోవుననియు శాస్త్రములలో గలదు.కంటిని అర్ధచంద్రాకారముగా చేయుమనియూ, అధికాకుండా కన్నును భ్రూమధ్యములో నిలుపుమనియూ భగవద్గీతలో కలదు. కన్నులు మూయగూడదు అట్లు మూసినందున నిద్రవచ్చును.అట్లు న్డివస్తుండగా,ఒకవిధమైన మైకము ఏర్పడును. అప్పుడు మనసు శాంతించినట్లు కనిపించును. కాని మూఢులు, ఇట్లు కలుగుటకు కారణము నిద్రామైకమని ఎరుంగక కన్నులు కూర్చుండినందున ప్రశాన్తము కలిగినట్లు భావింతురు. కొందరి మనస్సులను ఒకడు కంట్రోలు (Control) చేయగలడా ? అట్లు చేయగలడని శాస్త్రములలో యెచ్చటను కానరాదు. అట్లు కాకుండా, అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మతో నిట్లడిగెను

శ్లో॥ చంచలం హి మన: కృష్ణ ! ప్రమాథి బలవద్ధృడం ।
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్ ॥
శ్లో॥ అసంశయం మహాబాహో ! మనో దుర్నిగ్రమం చలమ్ ।
అభ్యాసేన తు కౌన్తేయ ! వైరాగ్యేణ చ గృహ్యతే ॥
శ్లో॥ అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతిమమే మతి: ।
వశ్యాత్మనా తు యతతా శక్యో వాప్తుముపాయత: ॥

( భగవద్గీత 6అ. 34,35,336, శ్లో )

ఓ కృష్ణా ! మనస్సు మిక్కిలి చంచలమయినది. దృఢమగు ప్రమాదము గలది. దానిని నిగ్రహించుట చాల కష్టమని నేను భావిస్తున్నాను. ఏలయనగా గాలిని స్వాధీనము చేసికొనుట ఎంత కష్టసాధ్యమో,అంతటి కష్టసాధ్యము కాగలదని తలచెదను.

సమాధానము: ఓయి అర్జునా ! మనస్సును స్వాధీన పరచుకొనుట కష్టసాధ&యమే. ఈ విషయములో ఎట్టి సందేహమును లేదు.కాని అభ్యాస వైరాగ్యముల చేత స్వాధీనము చేసికొనవచ్చుచను. అట్లు కానందున పైన చెప్పబడిన "సర్వత్ర,ఆత్మదర్శనము" మిక్కిలి కష్టము కాగలదు అనే విషయములో యెట్టి సందేహమున్ను లేదు. కాని పై చెప్పబడిన అభ్యాస వైరాగ్యములనే ఉపాయములచేత స్వాధీనము చేయవచ్చును. సర్వశక్తి సమ్పన్నుడున్ను,అవతారపురుషుడున్ను అగు శ్రీకృష్ణపరమాత్మ, అర్జునుడు పై విధముగా అడిగినప్పుడు, నీ మనస్సును నేను కంట్రోలు (Control) చేయక, అభ్యాస వైరాగ్యములు కావలెనని ఏల బోధించిరి ?

"అభ్యాసమనగా" కన్నుమూసి కూర్చుండుట కాజాలదు. ఆరణం మనస్సు మిక్కిలి చంచలమైనది. కనుక దానికి సాధనము అభ్యాసమని యెరుంగవలె. ఏ అభ్యాసము చేసినందున మనసుకు ఏకాగ్రతకలుగునో వాటికి తగిన ప్రయత్నమని భావము. అబ్యాసము మాత్రము చాలదనియు, ఆ అభ్యాసమునకు తగిన విరక్తి కూడ అవసరమనియు యెరుంగవలె. మనస్సు నిశ్చలముగా చేయుటకు బుద్ధియోగము అవసరము కాగలదని భగవద్గీతలో బోధించిరి.

శ్లో॥ బుద్ధియోగము ప్రాశ్చిత్య మచ్చిత్తస్సతతం భవ

( భగవద్గీత 18 :57 )

"బుద్ధి యోగము నాశ్రయించిన వాడవై, నాయందు, అనగా ఆత్మ యందు చిత్తముగలవాడవు కమ్ము."

శ్లో॥ "అహమాత్మా గుడాకేశ ! " ( భగవద్గీత 10 :20 )

"అర్జునా ! నేను ఆత్మ స్వరూపుడను" బుద్ధియోగమనగా యోగము ఈ అభ్యాసము చిత్తైకాగ్రతకు సాధనము కాగలదని పరమాత్మ బోధించిరి కనుక,ఆత్మయే ప్రశాన్తత గలది. కనుక, ఆత్మయందు మనస్సును నిలిపినందున మాత్రమే శాంతి కలుగును అన్యత్ర యెచ్చట మనస్సును నిల్పినను కన్నుమూసి కూర్చుండినగాని, శాన్తి కలుగదని సర్వవేదాన్త సిద్ధాంతము కాగలదు. ఆత్మ ఎవరికి వారి బుద్ధి గుహయందుగలదు. కనుక ఆ స్థానమును గురుముఖత యెరింగి, మనస్సును పైన చెప్పిన అభ్యాస వైరాగ్యములతో స్వాధీనము చేసికొని, ఆత్మ స్థానమందు నిలిపినందుననే శాంతి కలుగును అట్లు కానందున శాంతి ఎన్నడును కలుగదని వేదాన్త సిద్ధాంతము

శృతి స్మృతులను ఆశ్రయించి,ప్రవృత్తించువారలు దేవాంశ సంభూతులు. వాటికి విరోధముగా ప్రవర్తించచువారలు అనురసంపత్తి గలవారలు జన్మజన్మలలో పొందుదురని భగవద్గీతలో కలదు. అధమగతి యనగా పశుపక్ష్యాది జన్మలని యెరుంగవలె.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతి:

# భక్తి

భక్తి యనగా పరమేశ్వరుని యందు గల ప్రేమ యని ఎరుంగవలె. ఒకరి యందు ప్రేమను సంపాదింపవలయున్న అతడు ఉన్న చోటున్నూ అతని స్వరూపమున్నూ తెలిసి యుండవలె గదా ! అట్లు స్వరూపమమున్ను, సంథలమున్ను తెలియని యెడల అతని స్వరూపమున్నూ తెలిసి యుండవలె గదా ! అట్లు స్వరూపమున్ను,స్థలమున్ను తెలియని యెడల అతని ప్రేమను ఎవరున్ను సంపాదించజాలరు. ఉదా : రత్నము కావలసిన వానికి, రత్నము యొక్క స్వరూపమున్నూ, ఆ రత్నమున్న చోటున్నూ తెలియవలెను. అటుల తెలియక పోయినందున రత్నమునుకొని ఒక రాయిని సంపాదించవచ్చును అందు వలన ఎటువంటి ప్రయోజనము కలదో అధే విధముగా ఈశ్వరుని నిజస్వరూపమున్నూ, స్థానమున్నూ ఎరుంగక తప్పుగా భావించి సేవించువారు పై దానికి గల లాభమే పొందగలరు. ఈశ్వరుడు సర్వవ్యాపి యని అందరును చెప్పుదురు. అటులనే జగత్తులో వినికిడి గూడా కలదు. ఈవ్వరుడు, సర్వవ్యాపి అయినందున, ఎంతటి అవివేకి అయినను ఆలోచించినచో తనలో గూడ యండవలెనని ఎరుంగగలడు. తనలో ఈశ్వరుడుండగా ఆ ఈశ్వరుడు ఉన్నచోటు తెలిసికొని, అచటకు వెళ్ళి, ఈశ్వరుని సేవించి అతని ప్రేమను సంపాదింపవలయును. కాని రత్నమును కావలసినవాడు రత్నమును తన ఇంటిలో యుంచుకొని అది యెరుంగక దాని కొరరకు వెళ్ళి దారిలో వెతికిన వాడు ఎంతటి మూఢుడో, అటులనే ఈశ్వరుడుండగా ఆ ఈశ్వరుని కొరకు ఇతరత్రా వెళ్ళి వెదుకువాడు గూడ అటువంటి మూఢుడే కాగలడు.

శ్లో॥ ఈశ్వరస్సర్వ భూతానాం హృద్దేశేర్జున తిష్టతి
భ్రామయన్ సర్వభూతాని యంత్రారూడాని మాయయా

( భగవద్గీత - 18 ; 61 )

తమేన వరణం గచ్ఛ సర్వభావేన భారత !

( భగవద్గీత - 18 : 62 )

ఓ అర్జునా ! ఈశ్వరుడు సర్వజీవుల హృదయమునందు గలడు.అతడు సర్వభూతములను తన మాయచే యంత్రములో ఆరోహణము చేసిన వానిని ఎట్లు త్రిప్పునో, జీవులను అట్లు త్రిప్పుచున్నారు. కాని ఆమాయను జయించవలెనన్న అట్టి ఈశ్వరునే శరణము నొందవలెనని బోధించుచున్నది. కనుక ఎవరికి వారు, హృదయములో గల ఈశ్వరుని తప్ప, వేరే ఎచటికి వెళ్ళినను మాయను జయింపలేరని భావము.

''తమేవ'' అనే పదప్రయోగము వలన ఆయననే తప్ప ఇతరత్రా శరణ్యము లేదని వ్యక్తము కాగలదు. ఈశ్వరుడు అవ్యక్తుడు గనుక రూప నామములు లేనివాడు కారనము - అవ్యక్తమునకు రూపనామములుండవు. వ్యక్తమునకు మాత్రమే రూపనామములుండును.

శ్లో॥ అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయ:

( భగవద్గీత - 7 : 24 )

అవ్యక్తమగు నన్ను వ్యక్తునిగా భావించి, పూజించువాడు విశేషమూఢుడని గీతలో చెప్పబడియున్నది. కనుక నాకు నామరూపములు గలవని భావించి, పూజించువారు భక్తులు ఎట్లు కాగలరు ? మూఢులు ఈశ్వరుని ఎరుంగలేడని చెప్పక తప్పదు. ఇది యెట్లనగా రాముని ప్రేమ కావలసిన వాడు గోవిందుని ప్రేమకొరకు వెదకినటువంటివాడే కాగలడు.కారణం - రాముడు ఎవరో తెలియనందున కలిగిన పొరపాటు కాగలదు. కాని రాముని ప్రేమ కావలసినందున రాముని ప్రేమించవలెననేది నిర్వివాదము కాగలదు గనుక యదార్ధమగు ఈశ్వరుని యెరింగి సేవించుట వలన వానికి ఆత్మజ్ఞానము ప్రకాశించునని శాస్త్రములలో గలదు. తనలో ఈశ్వరుడు పైభాగమునందును జీవుడు క్రింది భాగమునందున్నూ గలరు. కాని జీవుడు క్రిందు ముఖముగా నుండి జగత్తును చూచుచున్నాడు. అట్లుండగా పైన గల ఈశ్వరుని ఎరుంగుట కష్టసాధ్యము కాగలదు. ఎట్లనగా పైన ఉన్న సూర్యుని చూడవలెనన్న చూచువాని ముఖము క్రిందుగా నుంటే ఎట్లు చూడగలడు ? అది దుస్సాధ్యము కాగలదు గదా ! ఇందువలననే ఉత్తరగీతలో అర్జునుడు, శ్రీకృష్ణభగవానుని యిట్లడిగెను.

శ్లో॥ దుర్విజ్ఞేయం దురారాధ్యం దుష్ప్రగమ్యం జనార్ధన !
అథోముఖం యథాభూత్వాం హృదయే కేనగచ్ఛతి

(ఉత్తరగీత)

ఓ కృష్ణా ! అథోముఖముగా ఉన్న జీవుడు ఈశ్వరునెరుగుట దుస్సాధ్యము, ఎరుంగని వాడు ఈశ్వరుని ఎట్లు ఆరాధించగలడు ? అతడు ఆ ఈశ్వరుని ఎట్లు పొందగలడు ? భగవానుడు అర్జునుడు అడిగిన వాటికి సమాధానముగా యిట్లు బోధించిరి.

శ్లో॥ అథోముకంతు హృత్పద్మముద్ధృత్య ప్రణివేనతు

(ఉత్తరగీత)

"అథోముఖముగా నున్న హృదయ పద్మమును ప్రణవముచేత ఊర్ధ్వముఖముగా చేయుము అట్లు చేసినందున పైది సాధ్యము కాగలదు.తనలో గల ఈశ్వరుని దర్శించి భక్తిని సంపాదించవలెనన్న ప్రణవోచ్చారన చేయవలెనని శస్త్ర నిచ్ఛయము. నిజస్థితి యిట్లుండగా,కొందరు మూఢులు నామములను గట్టిగా ఉచ్చరించుచూ గంతులు వేయుట ను భక్తి యని భావింతురు. ఒకటి - నామము లేని వానికి నామమును గలుగజేయుట మూఢత్వము.రెండవది- రామ లేక కృష్ణ అనే నామములను గట్టిగా ఉచ్చరించుట వలన మనశ్శక్తి బయటకు వెళ్ళి నశించును. ఈ శక్తి ఈశ్వరశక్తియే కాగలదు. తనలో గల ఈశ్వరశక్తిని బయటకు పోనిచ్చినందున బలహీనత కలిగి పడిపోవును. యిట్లు పడిపోవుటను తన్మయమని యెరుంగువారు మూఢులుకారా ! మరియున్ను రాముడుగాని,కృష్ణుడుగాని సర్వత్ర యున్నవాడని యెరింగియుంటే యింత గట్టిగా అరచుటయేల ? అతడు చెవిటివాడా యేమి ? సర్వత్రలోపల

వెలుపల నిండియున్నవాడే ఈశ్వరుడు అయినందున యింతగట్టిగా అతనిని గురించి అరవవలసిన పనిలేదు. కనుక యిట్లు గంతులువేసి అరచువారలకు దేవుని గురించి తెలియదని చెప్పక తప్పదు.దేవుని తెలియనియెడల వారి ప్రేమను ఎట్లు సంపాదించగలరు ? దేవుడు ఓంకారస్వరూపుడు. అతడి నామము ప్రణవమే కాగలదు.

శ్లో॥ ఓంకారం ప్రణవోజ్ఞాత్వా ప్రణవో బ్రహ్మ నిర్భయం
ప్రణవే నిత్యయుక్తస్య భయం విద్యతేక్వచిత్.

(మాండూక్యోపనిషత్ - గౌడపాదకారిళ)

"ఓంకారమును ప్రణవముగా తెలిసికొనుము. ప్రణవము కేవలము బ్రహ్మము కాగలదు. ఎల్లప్పుడున్ను ప్రణవముతో కూడిన వానికి అనగా ప్రణవమును జపించు వానికి ఎచటకూడ భయంముండదు."రామ,కృష్ణ ఇత్యాది అక్షర సంపుటునలు గల పేరులను పలుకుచుండగా స్వరము బాగుగా లేనియెడల వానిని వినువానికి ఆనందముగా నుండదు. కనుక స్వరము ఆనంద స్వరూపము గలదని ఎరుంగవలెను.

మరియు వానిని పలుకుటకు నాలుక, దంతములు, ఓష్టము,తాలుపు ఇత్యాది సంపుటి యున్నందున అక్షరరూపముగా బయటకు పలుకగలము. బయటకు పలుకుటకు ముందు అవి స్వరూపములుగా నుండును. గనుకనే వేదములలో స్వరమునకు ప్రాధాన్యము ఈయబడినది. ఇట్లు గట్టిగా పలుకుటకు కారనము - ఆ స్వరమును పైకి పంపిన ఆత్మయందు జేరి ఆత్మానందము కలుగునని భావము. వాటి రహస్యములిట్లుండగా ఇది తెలియక గట్టిగా బయటకు అరచుటవలన బ్రహ్మస్వరూపమగు ప్రణవము బయటకువెళ్ళి నవించినందున భక్తి ఎన్నడునూ కలుగజాలదు. మరియు అట్టివారలకు దేవుని గురించి తెలియదు కావున వారు పలుకుచున్న రామ,కృష్ణ ఇత్యాది వాక్యములయందు మనసునుంచినందున మోక్షము ఎట్లు కలుగును ? మోక్షము కావలసిన యెడల ఆత్మను ఎరింగి,ఆత్మయందు మనస్సును యుంచిధ్యానము - అనగా తదేకచింతగా నుంటే,ఆమనస్సును ఆత్మయందుండి ఆత్మానందమును అనుభవించును. "మోక్ష" పథమునకు "విముక్తి" యని అర్థము. విముక్తి యనగా బంధమునుండి విడివడుట బంధమనగానేమి ?ఇచ్చట కర్మయే బంధమని అనంతశాస్త్రములు బోధించచుచున్నవి కర్మలనుండి విడివడుటకు రామ, కృష్ణ ఇత్యాది పేరులను గట్టిగా అరచి గంతులు వేసిన యెడల కర్మలనుండి విముక్తులు కాగలరా ?ఎన్నడునూ విముక్తులు కాలేరు మరియు భక్తి అనునది వేరుగా నుంటే, ఇవి ఆనాటి నుండి బోధింపబడుచున్నట్లును గీతలో గలదు. సాంఖ్యయో బోదించిరి.అందులో భక్తి అనేది కానరాదు. కారణమేమనగా భక్తి,జ్ఞానములు వేరుగావు.

శ్లో॥ స్వస్వరూపానుసంధానం భక్తిరిత్యభిధీయతే

(వివేకచూడామణి)

"తన స్వరూపమును తనయందు కలుపుట భక్తియని యెరుంగవలె."తాను ఈశ్వరుడు,తన స్వరూపము జీవుడు గనుక జీవుని ఈశ్వరుని యందు కలుపుట భక్తి కాగలదని భావము.

శ్లో॥ కలౌ స్మరణేన ముక్తి:

అని యందురు. "కలికాలములో స్మరణ చేత ముక్తి కలుగునని" స్మరణ అనగా ధ్యానమని భావము. యిట్లెరుగక నామములు గట్టిగా అరచి గంతులు వేసినందున తనలో గల మనశ్శక్తి బైటకుపోయి,మనశ్శక్తి లేనివాడై, పిదప అట్లరచుటకు కూడ శక్తి లేనివాడై చనిపోవుట జరుగును. యిట్లు చేయువారలు మనుషులు కాక యుందురని తలచవలెను. కారణం - మనుష్యులనగా సత్యాసత్య విచారనా జ్ఞానము గల వారని అర్థము. విషయములను చక్కగా విమర్శించి విషయమును గ్రహించిన వారలు పైన ఉదహరించినట్లు విషయములను గ్రహించి, అటుగా ఆచరించి ముక్తిని పొందవలయును.

# జ్ఞా న ము

అద్వైతులసిద్ధాంతము వేదాంత శ్రవణ,మననాదులచేతనే మోక్షసిద్ధియనియు, అందువలన సర్వకర్మలను విడిచి,వేదాంత శ్రవణము చేయవలెననియు వారి వాదన.

సంన్యస్య శ్రవణం కుర్యాత్

సంన్యసించి, అనగా సర్వకర్మలను విడిచి, వేదాంత శ్రవణము చేయవలెను.కాని రజోగుణముండగా, కేవల వేదాన్త శ్రవణము చేత జ్ఞానము కలుగునా ? వేదాన్త విచారణ చేత రజోగుణము నశించునని వారి యభిప్రాయమొకటి గలదు.

శ్లో॥ మోక్షైకసత్తా విషయేషురాగం నిర్మూల్య సన్యస్యచ సర్వకర్మ
తచ్ఛ్రద్ధయా య: శ్రవణాది నిష్ఠో రజస్స్వభావం సధునోతి బుద్ధే:

(వివేక చూడామణి)

విషయములందుగల కోరికలను పూర్తిగా వదిలి,సర్వ కర్మలను విడిచి పెట్టి, వేదాన్త శ్రవణమునందు నిష్ఠను గలిగియున్నందున,బుద్ధికి గల రజోగుణము నశించునని వారి యభిప్రాయము.కాని,

శ్లో॥ రజ: కర్మణి భారత

( భగవద్గీత - 14 : 9 )

శ్లో॥ రజోరాగాత్మకం విద్ధి తృష్ణా సంగ సముద్భవమ్
తన్ని బధ్నాతి కౌంతేయ ! కర్మసంగేన దేహినమ్

( భగవద్గీత - 14 : 7 )

రజోగుణము కర్మయందు ప్రేరేపించునదియు, రజస్సు కోరికల సమూహమే యనియు, వాటినుండి యనేక కోరికలు పుట్టుననియు, వాటి చేత బద్ధుడయి,కర్మలయందు బద్ధునిగా చేయబడుననియు గీత చెప్పుచున్నది. కాన రజోగుణము ఉండగా సర్వకర్మలను విడచుటగాని, విషయములను పూర్తిగా వదులుటకుగాని వీలుపడదనియు, అందువలన గీతలో

శ్లో॥ సన్యాసస్తు మహాబాహో ! దు:ఖమాప్తుమయోగత:

(భగవద్గీత - 5 : 6)

అర్జునా ! యోగము లేని యెటల సన్యాసము ద:ఖమును కలుగచేయునని

శ్లో॥ రజసస్తు ఫలం దు:ఖం (భగవద్గీత - 14 : 16)

సన్యాస: కర్మయోగశ్చ నిశ్రేయన కరా వుభౌ

తయోస్తు కర్మ సన్యాసాత్కర్మయోగో విశిష్యతే

(భగవద్గీత - 5 : 2)

సంన్యాసమును, కర్మ యోగమును రెండును శ్రేయస్కరములే కాగలవు. ఒక నిముష కాలమైనను కర్మలను విడువలేరనియు, అందువలన యోగముతో కూడి, కర్మలాచరించుట మేలని, పరమాత్మ బోధించెను.

శ్లో॥ స్వభావజేన కౌన్తేయ ! నిబద్ధ స్యేన కర్మణా

కర్తుం నేచ్ఛసి యన్మమోహాత్కరిష్య స్వశోపితత్ ?

(భగవద్గీత - 18 : 60)

జీవుడు స్వభావజన్య కర్మచే కట్టుబడును. కాని మోహముచేత మానివేయ దలంచినను, వాడు వాటికి వశుడగుటచే కర్మలను చేయుచునే యుండును. పూర్వవాసనా బలముచే కర్మలను మానదలచినను మానలేడని భావము. కనుక కర్మ సన్యాసము సిద్ధింపదని భావము.

శ్లో॥ కర్మ త్యాగాన్న సన్యాపోన ప్రేషోచ్చారణేనతు ?

సంధౌ జివా2త్మమనోర్దైక్యం సంన్యాస: పరికీర్తిత:

(మైత్రేయ్యుపనిషత్)

కర్మలను మానినంతమాత్రమునగాని,సన్యస్తం మయా సర్వకర్మాని యని ఉచ్ఛరించి, కర్మలను విడిచిపెట్టుటగానీ, సంన్యాసము కానేరదు. సన్యాసము అనగా బ్రహ్మ తత్త్వమందు సర్వేంద్రియ మనోవృత్తులను ఉంచుట. సన్యాసము అనగా జీవాత్మ పరమాత్మల ఐక్యము. ఇది యోగము చేత వినా సిద్ధింపదు.

సన్యాసము అనగా సమమ్యక్ + న్యాసము =సన్యాసము

బాగుగా సర్వ కర్మలను విడచుటయని భావము.సర్వ కర్మలను బాగుగా విడువవలెనన్న రజోగునము పూర్తిగా శాంతినొందవలెను.కారణ: రజోగుణ స్వభావములగు కర్మలు రజోగునము అంత: కారణమున ఉన్నంతకాలమము మానలేవు. గనుక రజోగునమున్నంత కాలము సన్యాసము సిద్ధింపదు. గనుక యోగనిష్ఠలేని సన్యాసమే కాగలదు. మరియు అద్వైతులు సాధన చతుష్టయానంతరము వేదాంత శ్రవణమును చేయవలెనని యందురు. కాని యది పూర్తిగా అయుక్తము కాగలదు. సాధన చతుష్టయమమనగా

1. నిత్యా నిత్య వస్తు వివేకము.
2. ఇహా2ముత్ర ఫలభోగ విరాగము.
3. శమాది షట్క పంపత్తి
4. ముముక్షుత్వము

ఆత్మ అనాత్మలను గూర్చి బాగుగా శాస్త్రాదుల ద్వారా తెలిసి కొనుట అనగా ఆత్మ స్వరూప మిట్టిదనియు, అనాత్మ స్వరూపము ఇట్టిదనియునని భావింపవలయును. ఇహపరభోగములయందు విరక్తిని కలిగియుండుట, శమాది షట్కసంపత్తియనగా, 1) శమము 2) దమము 3) ఉపరతి, 4) తితీక్ష, 5) శ్రద్ధ, 6) సమాధానము. శమదమములనగా బాహ్యేంన్ద్రియ, అంతరేంద్రియనిగ్రహములను కలిగియుండుట.

శ్లో॥ ఇంద్రియాణాం నిరోధేన దేహ పశ్యంతి మానవా:

దేహే నష్టేకుతో బుద్ధి: బుద్ధి నాశాత్కుతోజ్ఞత:

(మనుస్మృతి)

ఇంద్రియ నిరోధమనగా బాహ్యేంన్ద్రియ,అంతరేంద్రియ నిగ్రహము ఇంద్రియ నిగ్రహము వలన మానవుడు దేహమందు ఆత్మను దర్శించును ఇంద్రియ నిగ్రహము కొరకు నిరాహారాదివ్రతములు అనుష్టించినందున శరీరము క్షీణించును. శరీరము క్షీణించినందున బుద్ధి యుండదు. బుద్ధినశించిన యెడల జ్ఞానముండదు కనుక, ఇంద్రియనిగ్రహము కొరకు నిరాహార వ్రతములు పనికిరావని భావము.

ఉపరతి యనగా (ఉప = సమీపే, రతి = ఆనందించుట ) ఆత్మ సమీపమున నుండి, ఆత్మ సుఖముననుభవించుట.

సహనము అనగా ఇతరులనుండి ఎంతగా దు:ఖము కలిగినను సహించి, మరల వారలకు ఉపకారము చేయుట.

సహనం సర్వ దు:ఖానాం ప్రత్యుపకార పూర్వకం

శ్రద్ధ యనగా ఆత్మ ప్రాప్తి యందు నిష్ఠ కగియుండుట. సమాధానము అనగా ప్రశాంత మనస్సును కలిగియయుండుట

"ముముక్షుత్వము" అనగా మోక్షేచ్ఛ. కానీ ఈ మోక్షేచ్ఛ అనుపదము మొదట ఉపయోగించవలె. కారనం - ఒక దానియందు ఇచ్ఛవున్నందుననే వాటికి గల ప్రయత్నము జరుగును. ఇచ్ఛయే లేని యెడల సాధనాల కొరకు ప్రయత్నింపరుగదా ! కనుక మోక్షేచ్ఛ పదము మమొదట నుండుట యుక్తము కాగలదు. సాధన చతుష్టయానంతరము బ్రహ్మజిజ్ఞాస కలిగియుండుననియు, కనుక జిజ్ఞాస యనగా వేదాంతశ్రవణము చచేయుట యనియూ, అద్వైతుల భావము కలదు. జిజ్ఞాస యనగా ఆసక్తియని గ్రహించవలెను.

ఈ ఆసక్తి 3 విధములుగా నుండును. 1) ఆసక్తి 2) అథ్యాసక్తి 3)అత్యంతాశక్తి, ఇట్లు మూడు విధములు - ఒక విషయమునందు అత్యంతాసక్తి యున్నందున అది వినా తదితరములేవియు గోచరించవు కనుక జిజ్ఞాస యనగా ప్రహ్మాయందు మనసు నిలచియుండుటచే బ్రహ్మము తప్ప తదితరములేవియు గోచరింపవు. అప్పుడు సర్వంఖల్విదం బ్రహ్మ అనే భావము కలుగును. అత్యంతాసక్తి యున్నందున జగత్తంతయు బ్రహ్మముగానే కనిపించును.

ప్రత్యగ్బహ్మణి చిత్తైకాగ్రత జిజ్ఞాసేత్యర్థ:

( విచార సాగరము )

ప్రత్యక్ అగు బ్రహ్మ మందు చిత్తమునకు గల ఏకాగ్రతయే జిజ్ఞాస పదమునకు అర్థము. గనుక వేదాంత విచారనకు తావు రాదు మరియు

శృతి : శాంతో దాంత ఉపరతి తితీక్షు సమాహితో భూత్వా
ఆత్మన్యే వాత్మానం పశ్యేత్

ఈ శృతి, సమాధి షట్క సంపత్తి సాధనలను గురించి బోధిస్తూ,అట్టివాడు తనయందుగల ఆత్మను చూడవలెనని బబోధించుచున్నది మరియు

శృతి : బిద్యతే హృదయగ్రన్థి చిద్యంతే సర్వ సంశయా:
క్షీయంతే చాస్య కర్మాణి యస్మిన్ దృష్టే పరాపరే

( కఠోపనిషత్ )

పరమాత్మను చూచినందున, అనగా ఆత్మను దర్శనమైనందున హృదయమునందుగల అజ్ఞానపు ముడి భేదించును. ఆత్మ ప్రాప్తి యందుగల సందేహములు నివృత్తించును. సర్వ కర్మలను నశించును.

శృతి : విషం తృష్ట్వామృతం దృష్ట్వా విషం త్యజతి బుద్ధిమాన్
ఆత్మాన మపి దృష్ట్వాహ మనాత్మానం త్యజామ్యహం

విషమును, అమృతమును జూచినందున వివేకము గలవాడు అమృతమమును గొని విషమును విడచును. అట్లే ఆత్మ, అనాత్మ రెండింటిని జూచిన వివేకి అనాత్మను త్యజించును, అనాత్మయనగా ఆత్మవ్యతిరిక్తమైన సర్వమున్ను అని భావము. గనుక ఆత్మ దర్శనము వలననే ఇవన్నియయును నివర్తింపగలవని సిద్ధించుచున్నది. గనుక ఆత్మ దర్శనమునకు ఉపాయము కావలెను.

శ్లో॥ సర్వ భూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శిన:

( భగవద్గీత 6 : 29 )

యోగనిష్ఠ గలవాడు సమదర్శియై తనయందు సర్వభూతములను సర్వభూతములయందు తనను జూచును.

కాని విచారన చేయమని అర్థము కానరాదు.

కాని వారు పొరపాటుపడుటకు కారణమేమనగా శృతి : ఒక చోట సత్కర్మలు చిరకాలము ఆచరించినందున మోఓఏచ్ఛ కలుగుననియు, పిదప మోఓఆన్వేషణము, యటుపిమ్మట వేదాంత వ్రవణములు చేయువలెననియు చెప్పుదురు. ఇచట సాధన చతుష్టయమని చెప్పి వాటిలో ముముక్షుత్వమనగా మోక్షేచ్ఛగదా ! గనుక వేదాంత విచారణ చేయవలెనని భావించి అట్లు బోధించుచున్నారు. గనుకనే సాదన చతుష్టయములో ముముక్షుత్వం అనేది మొదటగా యుండవలెనని వ్రాయవలసివచ్చినది. వేదాంత విచారణము వలన కలుగు జ్ఞానము సామాన్యజా&ఒనము కాగలదు. సాధనవలననే విశేషజా&ఒనము కలుగును. అది యోగము వినా కలుగదు.

భగవద్గీత : బహూనాం జన్మనామంతే జా&ఒనవాన్ మాం ప్రపద్యతే !
వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభ:

( భగవద్గీత - 7 : 19 )

జ్ఞానవంతుడు అనేక జన్మములెత్తగా "వాసుదేవస్సర్వమితి" అను జ్ఞానము కలుగును. అటువంటి మహాత్ములు చాలా అరుదు. వేదాంతశ్రవణములు చేయువారు చాలమంది యుండవచ్చును. కాని "వాసుదేవస్సర్వమితి" అనగా "సర్వం ఖల్విదం బ్రమ్మ" అనే అనుభవము కలవారు చాలా అరుదు.

శృతి : జన్మామంత్రైశ్చ బహుభిర్యోగో జ్ఞానేన అభ్యతే
జ్ఞానంతు జన్మనైకేన యోగాదేవ ప్రజాయతే

( యోగ శిఖోపనిషత్ )

జ్ఞానియనగా సామాన్య జ్ఞానము కలవాడు. అనేక జన్మములెత్తగా వానికి యోగము అభ్యమై వాసుదేవ స్సర్వమనెడి జ్ఞానము కలుగును. కంటికి తిమిర రోగము కలవానికి ఏక చంద్రుడే కలడని ఎంతగా వినినను, వానికి ఇద్దరు చంద్రులు గానే కనిపించును. తిమిరోగము పోగొట్టినందున ఎవరును చెప్పనవసరము లేకయే వానికి ఏక చంద్రజ్ఞానము స్వయముగానే కలుగును. ఇచ్చట తిమిరము అజ్ఞానము.అజ్ఞానమనగా జ్ఞానలోపమే.

విషయాదులు జ్ఞానమును కప్పివేయుట వలన ఉన్నజ్ఞానము ప్రకాశవంతముగా ఉండలేదు. గనుక నిజస్థితిని ఎరుంగుటకు తగిన జ్ఞానము చాలకపోయయెను. అందువలన విపరీత జ్ఞానము సంభవించెను. ఎట్లనగా త్రాటి యందు సర్పభ్రాంతియు,స్థాణువునందు పురుషభ్రాంతియు ఇత్యాదులు : కాని ఈ భ్రాంతి కటిక చీకటిలో నుండదు - తగిన వెలుతురులోను యుండదు. కాని చాలీచాలని వెలుతురులోనే కలుగును. కనుక కప్పివేసిన విషయజ్ఞానము ద్వారా చూచిన విషయములే గోచరించును.

ఎట్లనగా కంటికి పచ్చని గ్లాసువేసి దాని ద్వారా చూసినపుడు తెల్లగా ఉన్నను, పచ్చగానే గోచరించును.కనుక విషయాదులు నవించునందున యదార్ధము బోధపడును- గాన అజా&ఒన నివృత్తి అవసరము కాగలదు. (అవిధ్యానివృత్తి)

ఈ విషయములు రజోగుణము వలన కలుగును. రజోగునమే కోరికలకు కారనము. ఈ కోరికలే జ్ఞానమును కప్పివేసెను.

శ్లో॥ అవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరినా
కామరూపేణ కౌంతేయ ! దుష్పూరేణానలేనచ

(భగవద్గీత - 3 : 39)

జ్ఞానము కలవానికి నిత్య వత్రువుగా నున్నదియు, అగ్నివలె తృప్తి నొందనిదియు (అనగా అగ్నిలో పుల్లలను వేస్తూవుడగా మరల పుల్లలను కోరుచుండును.) అగు ఈ కామము అట్లనే ఎంత దొరికినను మరల కోరుచుండును. ఇట్టి కామమే జ్ఞానమును కప్పివేసి మోహము చెందుటకు కారనము.

శ్లో॥ కామ బంధనమే వేద నాన్యదస్తీహ బందనం
కామ బంధన ముక్తోహి నేహభూయోభిజాయతే

(వ్యాస వచనం)

కామమే బంధము కాని తదితర బంధములు ఏవియు లేవనియు, కామ బంధము నుండి విముక్తిని చెందినవానికి మరల జన్మములుండవని వ్యాసవచనము.

శృతి : పురుషస్య సుఖదు:ఖాది కారణం చిత్తధర్మ:
క్లేశరూపత్వాబంధో భవతి తన్నిరోధనం జీవన్ముక్తి:

ఎప్పుడు హృదయములో గల సర్వకోరికలు నశించునో అప్పుడు ఆ మానవుడు బ్రహ్మమును పొందును. గనుక బ్రహ్మమును పొందుటకు అడ్డు కామములని గ్రహించవలెను.కామములకు కారణము రజోగుణము.

శ్లో॥ రజసస్తు ఫలం దు:ఖం

(బగవద్గీత - 14 : 16)

పురుషుని సుఖదు:ఖములకు కారణం మనసే.కాని క్లేశరూపము చేత బద్ధుడయి దు:ఖనివృత్తి కలిగినపుడు జీవన్ముక్తుడు అగుచున్నాడు.

శ్లో॥ చిత్తస్యహిప్రసాదేన మంతి కర్మ శుభాశుభం
ప్రసన్నాత్మాత్మని స్థిత్వా సుఖమక్షయమశ్నుతే

(మైత్రేయ్యుపనిసత్)

అని బోధించుట వలన, దు:ఖనివృత్తి రజోగుణము నశించిననే కలుగుమ.కనుక రజోగుణ నివృత్తియయే జీవన్ముక్తి స్థితియని గ్రాహ్యమగుచున్నది.

శృతి : చిత్తస్యహి ప్రసాదేన హన్తి కర్మ శుభాశుభమ్
ప్రశన్నాత్మాత్మని స్థిత్వా సుఖమక్షయమశ్నుతే

చిత్తమునందు మలినము లేనందున చిత్తము ప్రసన్నంగా నుండును. (బాగుగా ప్రకాశించును.) అట్టి ప్రసన్న చిత్తము ఆత్మయందుండి నాశరహితమగు సుఖమును పొందుచున్నది. చిత్త మలినమున్న రజోగుణమే.

శ్లో॥ బంధస్య హేతుర్మలినం రజోగుణం

(వివేకచూడామణి)

ఈ మలినమగు రజోగుణము నశించినందున ప్రసన్న చిత్తము గలవాడు కాగలడు.

శ్లో॥ విక్షేతశక్తీ రజసస్వభవా

(వివేకచూడామణి)

రజస్వభవము గలది విక్షేపశక్తియే

శ్లో॥ విక్షేపో యస్య నాస్త్యస్య బ్రమ్మవేత్తయని యెరింగిన చాలదు. అతడు బ్రహ్మయే కాగలడు. ఈ విషయము యదార్ధదర్శులగు మునులచే బోధింపబడుచున్నది. గనుక రజోగుణము నశించిన వానిని బ్రహ్మముగానే యెరుంగవలెను.

ఆత్మానాత్మాకారం స్వభావదవస్థితం సదాచిత్తం
ఆత్మాన్యాకారతయా అనాత్మదృష్టిం విదధీత॥

(బ్రహ్మసూత్రం - భాష్యం)

స్వభావముగానే మనస్సు ఆత్మాకారముగాను, అనాత్మాకారముగాను ఉన్నది. గనుక అనాత్మాకారము అను విషయాకారము నివృత్తించి నందున మనస్సు బ్రహ్మాకారముగానే యుండును. యిందువలననె మనోహి బ్రహ్మ అని శృతి పలుకుచున్నది. గనుక బ్రహ్మప్రాప్తికి యోగము ముఖ్యావసరము

మరియును.

శ్లో॥ యయోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేష్ట్రియ:
సర్వభూతాత్మ భూతాత్మ కుర్వన్నపి నలిప్యతే

(భగవద్గీత - 5 : 7)

యోగముతో కూడినవాడు శుద్ధ మనస్సుకలవాడై - అనగా సత్త్వగుణము కలవాడై, సర్వభూతములలో యున్న ఆత్మ తన ఆత్మగాను,తాను సర్వభూతములతోను యున్నట్లుగను చూచును. అట్టివాడు కర్మలను ఆచరించును కర్మలచే బద్ధుడు కాడు.యోగనిష్ఠచే అద్వైతసిద్ధి కలుగునని గ్రాహ్యమగుచున్నది. ఏకమగు ఆత్మయందు అనేక భూత బావనలు కలుగచేసినది రజోగుణము

శ్లో॥ పృథక్త్వేనతు యద్జ్ఞానం నానా భావన్ పృథ గ్విధాన్
వేత్తి సర్వేషు భూతేసు తత్జ్ఞానం విద్ధి రాజసం

(భగవద్గీత - 18 : 21)

నానావిధ నామరూపములలో నానావిధ తరగతులుగా నెరుంగబడుజ్ఞానము రాజసజా&ఒనము.

శ్లో॥ బాహ్యే నిరుద్దే మనస: ప్రసన్నతా
మన: ప్రసాదే పరమాత్మ దర్శనం
తస్మిన్ సుదష్టే బవబంధనాశో
బమిన్నిరోధ: పదవీ విముక్తే:

(వివేక చూడామణి)

బాహ్యవృత్తిని నిరోధించిన యయెడల ప్రసన్నమైన మనస్సు గలవాడై అట్టి మనస్సుచేత పరమాత్మ దర్శనము చేయగలుగుననియు, బాహ్యనిరోధస్థితియె ముక్తి యనియయు, వివేక చూడామనిలో బోధించిరి. అట్టిస్థితి యోగముచేత కలుగునని-

శృతి : యోగేనాన్తర్ముఖో బుద్ధి: తతో నాశయతత్తమం

(కటోపనిషత్ - బాష్యం)

యోగముచేత మనస్సు అంతర్ముఖమునొంది అజ్ఞానము నశించునని

శ్లో॥ యతన్తో యోగినశ్చైనం పశ్యన్త్యాత్మాన్యవస్థితం
యతన్తోప్యకృతాత్మానో నైనం పశ్యన్త్య చేతస:

(భగవద్గీత 15 : 11)

ప్రయత్నపరులగు యోగులు (అనగా యోగనిష్ఠకలవారు) తమ హృదయమునందున్న ఆత్మను దర్శింతురు. అట్లుకానివారు ఇతర ప్రయత్నము చేసినను మనశ్శుద్ధి లేనివారలయి ఆత్మను కనలేరు.

శ్లో॥ ప్రశాన్తమనసం మ్యేనం యోగినం సుఖిముత్తమం
ఉపైతి శాన్త రజసం బ్రహ్మ భూతమకల్మషం

(భగవద్గీత - 6 : 27)

యోగి శాంతినొందిన రజోగుణమము కలవాడై, ప్రశాంత మనుస్కుడై, కల్మషరహితమగు బ్రహ్మమందుగల ఉత్తమమగు సుకమును పొందును

శృతి : యోగేన రహితం జ్ఞానం
న మోక్షాయ భవేద్విధే (యోగశిఖోపనిషత్)

యోగ రహితమగు జ్ఞానముచేమోక్షము లభ్యము కాదని శివుడు బ్రహ్మకు బోధించిరి. కనుక పైన వివరించిన శృతి స్మృతుల ద్వారా కేవలవేదాంత శ్రవణముచేత మోక్షము లభ్యముకాదనియు, మోక్షసిద్ధి యోగముచేతనే కలుగుననియు బోధపడుచున్నది.అందుచేతనే భగవద్గీతాద్యాయాంతమందు "బ్రహ్మ విద్యాయాంయోగ శాస్త్రే" యని అనుటకు కారణము. కాని శృతి ఒకచోట శ్రవణ, మనన, నిధిధ్యాసములు ఎల్లప్పుడును అభ్యసించిన యెడల జీవన్ముక్తుడు కాగలడని గలదు.ఇట్లు అభ్యసించుట జ్ఞానమార్గమని బావము. అనగా సన్యాసాశ్రమమును తీసికొనినవారు కర్మలను ఏ మాత్రమము ఆచరించరాదనియు, అట్లు కర్మలను ఆచరించినందున వారు శ్రవణ మనములచేత సంపాదించిన జ్ఞానము నశించిపోవుననియు గలదు.

శ్లో॥ యథా తండుల సంపర్కాత్ నారికేళం వినశ్యతి
తథైవోదక సంపర్కాత్ సమూలం మధు నశ్యతి
తతో ముముక్షోస్తు యతేత్కర్మకార&యం నకించన

మోక్షేచ్ఛ కలిగి వేదాంత శ్రవణము చేయువారు కర్మలనాచరించినందున-

నారికేళము బియ్యములోనుంచిన ఎట్లు నశించునో, తేనెలో నీళ్ళు కలిసిన ఎట్లు ఆ తేనె పాడగునో అట్లనే వేదాంత శ్రవణము వలన కలిగిన జ్ఞానము నశించును. గాన ముముక్షువు - అనగా మోక్షేచ్ఛగలిగి వేదాంత శ్రవణము చేయువాడు - కర్మలను కొంచెమైనను ఆచచరించరాదని భావము. కాని శోకమోహములతో కూడినవాడు కర్మలను మానరాదని భగవద్గీత బోధించుచున్నది. శోకమోహములు దేహాత్మబుద్ధిచే కలిగెను. అందు వలన ఓ అర్జునా ! నీకు కర్మయందే అధికారము గాని జ్ఞానమందు లేదు.

శ్లో॥ కర్మణ్యేవాధికారస్తే మాఫలేము కదాచన

(భగవద్గీత - 2 : 41)

శృతి : దేహోహమితి సంకల్పో మహాపాపమితిస్ఫుటం
దేహోహమితి యత్ జ్ఞానం తదేవ నరకం స్మృతం

(తేజ బిందూపనిషత్)

దేహమే నేనను భావమే మహాపాపమనియు,దేహము నేననే జ్ఞానమెద్ది కలదో అదియే మహానరకము కాగలదని శృత్యర్థము.

శ్లో॥ "దేహం పశ్యతీతి పశు:"

శ్లో॥ శరీరమేన స్వాత్మానం పశ్యతీతి పశుర్మత:
తద్దర్శిచేత్ పండితోపి తస్యాప్యస్య కిమంతరం

దేహమును జూచువాడు పశువుకాగలడనియయు, పండితుడైనను అట్లు శరీరమును ఆత్మగా భావించినందున వానికిన్నీ,పశువుకున్ను వ్యత్యాసమేమియు లేదనియు యెరుంగవలయును.

ఇట్లు దేహాత్మబుద్ధి కలవారు పశువులతో సమానము (అనగా వివేకహీనులు) అని బోధించుచుండగా :

దేహాత్మబుద్ధి కలవారు సన్యసించుటకు అధికారము లేదనియు,అట్టివారు నిష్కామముగా కర్మలాచరించలెరనియు, శుద్ధాంత: కరణులు గారనియు,అందుచేత ఆత్మదర్శనము చేయలేరనియు తెలుచున్నది.

ఇందువలననే సన్యాసం యోగం వినా కష్టము కాగలదు గాన యోగము మోక్షమునకు ముఖ్యసాధనము కాగలదని గీత భావమైయున్నది. మరియు జ్ఞాన శబ్దమునకు నిర్వచనమేమనగా-

శృతి : "అభేద దర్శనం జ్ఞానం"

(మైత్రేయ్యుపనిషత్)

చైతన్యం వినాకించిన్నాస్తీతి సాక్షాత్కారానుభవం జ్ఞానం
నానాత్మభేద కల్పిత జ్ఞానమజ్ఞానం (నిరాలంబోపనిషత్)

భేదభేదములుగా గల బూతములయందు ఏకమగు ఆత్మను దర్శించుట జ్ఞానమనియు, చైతన్యము ఏదియు, ఏకొంచెమైనను ఇచ్చట లేదని అనుభవం కలిగియుండుట జ్ఞానమనియయు, ఆచైతన్యమందు అనేక భేదముగా నెరుంగుట అజ్ఞానమనియు శృతి బోధించుచున్నది కనుక జ్ఞానాదేవతు కైవల్యం అనే శృతికి విరోధము ఏమియూ లేదు.

జ్ఞానమనగా శ్రవణ మాత్రము కాదనియు,అనుబవమును కలిగి యుండుటయే జ్ఞానమనియు శృతి వాక్యమునుండి బోధపడుచున్నది. గనుక ఆత్మానాత్మవిచారణ ఆత్మ స్వరూపమిట్టిదని యెరింగి దానిని పొందుటకు యోగము అవసరమని భావింప వలయును.

"య జ్యతే అనేన ఇతి యోగ:-"

యోగమునకు ధృత్వర్థము ఇట్లున్నది. పొందదగిన వాటిని పొందుటకుగల ఉపాయము యోగమని,పొందదగినది ఆత్మగనుక దానిని పొందుటకుగల ఉపాయము యోగమని భావము.అంత:కరణశుద్ధి లేని వానికి దేహాత్మబుద్ధి యుండును. అట్టి వానికి సన్యాసము ఎట్లు సిద్ధించును కాని అంత:కరణశుద్ధి కలిగినందున తనలోగల ఆత్మను తాను దర్శించగలడని అనేక శృతి,స్మృతులచే వ్యక్తము చేసిరి. కనుక వేదాంత శ్రవణముతో బోధపడుచున్నది.

శ్లో॥ యోగాన్నిర్దహతిక్షిప్రం అశేషం పాప పంజరం
ప్రసన్నం జాయతే జ్ఞానం జ్ఞానాన్నిర్వాణ మృచ్ఛతి

(కూర్మపురాణము)

శృతి : ప్రశమనోపాయో "యోగ" ఇత్యభిధీయతే

(మహోపనిషత్)

శ్లో॥ యోగేన గతకామానాం భావనా బ్రహ్మచక్షసే

(ఉత్తరగీత)

శ్లో॥ యోగయుక్తో విశుద్ధాత్మా

(భగవద్గీత - 5 : 7)

శ్లో॥ యం సన్యాసమితి ప్రాహు: యోగం తం విద్ధి పాండవ !

(భగవద్గీత - 6 : 2)

యోగయుక్తో మునిర్బ్రహ్మన చిరేణా ధిగచ్ఛతి

(భగవద్గీత 5 : 6)

నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగ సంసిద్ధ: కలేనాత్మని విందతి

(భగవద్గీత - 4 : 38)